నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30.5^0
కనిష్ఠం 12.5^0

సంగారెడ్డి

సోమవారం 1, జనవరి 2018 ntnews.com ntsangareddy.com పేజీలు : 20



ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



- ధూంధాంగా నూతన సంవత్సర వేడుకలు
- అర్ధరాత్రి వరకు ఆడిపాడిన యువత
- కేకుల కోతలతో 'కొత్త' సందడి
- జోరుగా మద్యం అమ్మకాలు
- కిటకిటలాడిన వైన్స్, బార్లు
- పటిష్ట బందోబస్తు చేపట్టిన పోలీసు శాఖ

సెంటర్ స్ప్రెడ్‌లో..

ఎన్నో జ్ఞాపకాలు.. మరెన్నో ఆనందాలు.. మరచిపోని అనుభూతులు కలిగించిన 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ జిల్లావాసులు కొత్త సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. అసలే ఆదివారం.. ఆపై డిసెంబర్ 31 కావడంతో జిల్లా అంతటా నయా జోష్ నెలకొన్నది. ఉదయం నుంచే బేకరీలు, హోటళ్లు కిటకిటలాడగా.. నగరానికి జిల్లా దగ్గరగా ఉండడంతో శివారు ప్రాంతాల్లో న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు రద్దీగా మారగా.. బార్లు తెరిచి అమ్మకాలు సాగించారు. పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు, సంగారెడ్డి మండలంలోని మంజీరా ప్రాజెక్టు వద్ద ప్రజల సందడి ఎక్కువగా కనిపించింది. జిల్లాలోని ప్రధాన రహదారులు, కూడళ్లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు.

- సంగారెడ్డి చౌరస్తా

అభివృద్ధి వైపే మేము..

- టీఆర్ఎస్‌లోకి మూకుమ్మడిగా చేరికలు
- పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే చింతాప్రభాకర్

3

తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పనులను చూసి టీఆర్ఎస్‌తోనే మేము సైతం అంటూ కాంగ్రెస్ నేతలు, ప్రజలు పార్టీలో చేరుతున్నారు. ఆదివారం కొండాపూర్ మండలంలోని అనంతసాగర్, తొగర్‌పల్లి గ్రామాలకు చెందిన 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల అభివృద్ధే టీఆర్ఎస్ లక్ష్యమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసే ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతామంటూ ముందుకు రావడం సంతోషకరమన్నారు.

- కొండాపూర్

నేటి నుంచి

మోతీమాత జాతర

- రెండు రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాలు
- పార్కింగ్ స్థలాలు, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి
- పారిశుద్ధ్య పనులు, తాత్కాలిక మరుగుదొడ్ల సౌకర్యాలు ఉండాలి
- జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు

20



టీబీకి చెక్

- వారానికి మూడురోజుల పద్ధతికి స్వస్తి
- వ్యక్తి బరువును బట్టి మందులు
- అందుబాటులోకి వచ్చిన నూతన విధానం
- రెండు కేటగిరీల వారీగా మందుల పంపిణీ
- జిల్లాలో 1,150 మంది వ్యాధిగ్రస్తులు

13

ntnews.com ntsangareddy.com
అందోల్
ntnews.com ntsangareddy.com

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు వట్‌పల్లి విద్యార్థులు

వట్‌పల్లి: శనివారం బీరంగూడలో జరిగిన ఫోర్త్ లెవల్ రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ-కరాటే పోటీల్లో వట్‌పల్లి మండలానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కరాటే మాస్టర్ అశోక్ తెలిపారు .శాంతినికేతన్ పాఠశాలకు ఎందిన నందిని(గోల్డ్‌మోడల్),మనీశ్ (గోల్డ్‌మోడల్), మోడల్ స్కూల్‌కు చెందిన కిశోర్ (సిల్వర్), ప్రశాంత్ (సిల్వర్) మోడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని మాస్టర్ అశోక్ పేర్కొన్నారు. అదే విధంగా ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీల్లో 16 మంది విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రంశసా పత్రాలు అందజేసి, వారికి మంచి శిక్షణనిచ్చి రాష్ట్ర స్థాయికి వెళ్లేందుకు కృషిచేసిన మాస్టర్ అశోక్‌ను అకాడమీ గ్రాండ్ మాస్టర్ ప్రసాద్, సీనియర్ మాస్టర్లు, పలువురు యువజన సంఘాల అధ్యక్షులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.


రాష్ట్ర విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం


విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేస్తున్న దృశ్యం

బాధిత గిరిజనులకు దుస్తులు, సామగ్రి పంపిణీ


బాధిత గిరిజనులకు దుస్తులను అందిస్తున్న సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్

అందోల్, నమస్తే తెలంగాణ : పుల్కల్ మండలం చక్రియాల్ గ్రామానికి వలస వచ్చిన చెరుకు కూలీల గిరిజన కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు తనవంతు ప్రయత్నంగా దుస్తులు, సామగ్రిని అదివారం సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్ అందజేశారు. వీరంతా కౌడిపల్లి మండలం భుజరంపేట వద్దనున్న ఎర్రమట్టి తాండాకు చెందిన కూలీలు. కొన్ని రోజుల క్రితం చక్రియాల్‌కు వలస వచ్చారు. అయితే గత నెల 27 వీరికి చెందిన తాత్కలిక గుడిసెలు ప్రమాదవశాత్తు దగ్ధం కావడంతో, వారి వంట సామగ్రి, దుస్తులు కాలిపోయాయి. వీరికి చేయూతనందించేందుకు సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్ మహిళలకు చీరలు, పిల్లలకు డ్రెస్‌లు, వంట సామగ్రిని పంపిణీ చేసారు. ఆయనతో పాటు గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, నాయకులు పూల్‌సింగ్, ప్రకాశ్, అశోక్, వినోద్, శివాజీ నాయక్, అనిల్‌కుమార్ ఉన్నారు

జై గౌడ్ సంఘం అధికార ప్రతినిధి ఎన్నిక

పుల్కల్: జై గౌడ్ సంఘం సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా పుల్కల్ మండలం ముద్దాయిపేట కు కలాలి చంద్రయ్య గౌడ్‌ను నియమించారు.ఆదివారం సంగారెడ్డి జిల్లా జై గౌడ్ సంఘం జిల్లా సమావేశం జరిగింది.ఈసమావేశంలో చంద్రయ్యగౌడ్‌ను జైగౌడ్ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగ ఎన్నుకున్నుట్లు రాష్ట్ర జైగౌడ్ సంఘం ఉపాధ్యక్షుడు చెంది శ్రీనివాస్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అబివృద్ధికి కృషిచేస్తాయనని తెలిపారు.ఈ జైగౌడ్ సంఘం సమావేశంలో శంకర్‌గౌడ్, ధన్‌రాజ్ గౌడ్ పాల్గొన్నారు.

వందేండ్ల వేపచెట్టు ఎండిపోయింది


దేవునూర్ చౌరస్తాలో ఎండిపోయిన వేపచెట్టు

వట్‌పల్లి: వాతావరణంలో వస్తున్న మార్పులకు ఎన్నో ఔషదగుణాలున్న వేపచెట్టు సైతం ఎండిపోయింది. తెలుగువారి కొత్త సంవత్సరం ఉగాది రోజు పచ్చడిలో వేపపువ్వును తీసుకోవడం మొదలు వేపచెట్టు ఆకు, కొమ్మలు, వేళ్లు, వేపకాయలు ఇలా ఒక్కటేమిటీ వేప చెట్టు ప్రతి భాగంలో ఏదో ఒక రోగాన్ని తగ్గించే ఔషధ గుణాలుంటాయి. పురాతన కాలం నుంచి వైద్య పరంగానూ, ఆధ్యాత్మికంగానూ వేపచెట్టుకు ఎంతో విశిష్ట స్థానం ఉంది. ఎలాంటి రోగం వచ్చినా వేపాకు పసరు వేశామంటే రోగం నయమయ్యేదని,దెబ్బ తగిలినచోట పసరు రుద్ది, వాపు ఏర్పడిన దగ్గర ఆకుతో కాపడం పడితే మళ్లీ రోగం తిరగబెట్టేది కాదనీ పెద్దలు చెబుతుంటారు. ఇప్పటిలాగా అప్పుడు మందులు ఉండేవి కావనీ ఎలాంటి రుగ్మతలైనా వేపాకుతో నయం కావాల్సిందే అని చెబుతుంటారు. అదే విధంగా రైతులు ఇంట్లో నిల్వ చేసిన ధాన్యంలో పురుగు పట్టకుండా కూడా వేపాకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. అంతటి విశిష్టత కలిగి...ఎన్నో రోగాలను నయం చేసే వేపచెట్టుకు ప్రసుత్తం రోగం పట్టుకుంది. మండలంలోని దేవునూర్ చౌరస్తాలో వందేండ్ల చరిత్ర కలిగిన వేపచెట్టుకు పురుగు పట్టి ఆకులు రాలి వేలు,కొమ్మలు పూర్తిగా ఎండిపోయి దర్శనమిస్తున్నది. దీంతో ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రైతులు వెనుకటి రోజుల్లో మాదిరిగా మందులు లేని పంటలు పండిస్తే ఇలాంటి పరిస్థితులు ముందు ముందు రావంటున్నారు ప్రకృతి ప్రేమికులు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమే



పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ కార్పొరేషన్ జిల్లా అధికారి శ్రీధర్

అందోల్, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ శాఖాల్లో పనిచేసే వారందరూ పదవీ విరమణ పొందడం సహజమేనని ఎస్పీ కార్పొరేషన్ జిల్లా అధికారి శ్రీధర్ అన్నారు. శనివారం రాత్రి జోగిపేటలోని ఎస్పీ హాస్టల్‌లో కామాటిగా పనిచేస్తున్న లక్ష్మీపతి పదవీ విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ప్రసంగించారు. ఏ శాఖాలో, ఏ స్థాయిలో పనిచేసినా, విధులను మాత్రం బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్ మల్లికార్జున్ మాట్లాడుతూ లక్ష్మీపతి వసతి గృహంలో చేపట్టిన సేవలను ఆయన కొనియాడారు. సమయ పాలనను పాటించి, విధులను సక్రమంగా నిర్వర్తించేవారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం లక్ష్మీపతి దంపతులకు సన్మానం చేసారు. కార్యక్రమంలో జిల్లా సహాయ సంక్షేమ అధికారి మల్లేశం, హాస్టల్‌ల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చురుకుగా మురుగు కాలువల నిర్మాణం పనులు

తీరనున్న ప్రజల ఇబ్బందులు

హత్నూర: కొన్నేళ్ల క్రితం నిర్మించిన మురుగు కాలువలు ధ్వంసమవడంతో మురుగునీరు ఇళ్ల మధ్య చేరి గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యారు. వర్షాకాలం వస్తేచాలు వర్షంనీటితోపాటు మురుగు నీరు ఇళ్ల ముందు ప్రవహించడంతో దోమలు వ్యాప్తిచెంది రోగాలబారిన పడ్డ సంఘటనలూ ఉన్నాయి. అంతేకాకుండా కొన్నిచోట్ల మురుగు నీరుచేరి మురికి కూపంగా మారడంతో సమీప ఇండ్ల ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడ్డారు. దీంతో మురుగు కాలువలులేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎలాగైనా పరిష్కరించాలన్న సంకల్పంతో ఆగ్రామ సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధులతోపాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహకారంతో గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం పనులు చేపట్టారు. ప్రస్తుతం మురుగు కాలువల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. మండలకేంద్రమైన హత్నూర గ్రామసర్పంచ్ బాదెజయశ్రీశివశంకర్‌రావు గ్రామంలో మురుగు కాలువల నిర్మాణానికి గ్రామ పంచాయతీ నిధులు రూ.5లక్షలు ఖర్చుచేసి పనులు ప్రారంభించారు. మరికొన్నిచోట్ల మురుగు కాలువల నిర్మాణానికి నిధులు సరిపోకపోవడంతో ప్రజాప్రతినిధులను ఆశ్రయించారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు వెంటనే స్పందించి గ్రామంలో మురుగు కాలువల నిర్మాణానికి చెరో రూ. 5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడంతో మొత్తం గ్రామంలో రూ.15లక్షలతో మురుగు కాలువల నిర్మాణం పనులు ఊపందుకున్నాయి. దీంతో అవసరమున్నచోట మురుగు కాలువల నిర్మాణం పనులు చేపట్టడంతో ప్రస్తుతం గ్రామంలో పనులు చురుకుగా సాగుతున్నాయి. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.


గ్రామంలో చురుకుగా సాగుతున్న మురుగు కాలువ నిర్మాణ పనులు

ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు



స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి సిద్ధంగావున్నా. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని అడిగిన వెంటనే ఆయన మంచి మనస్సుతో స్పందించి నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగాఉంది. అంతేకాకుండా ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి సహకారంతో గ్రామానికి నిధులు మంజూరుచేయించడంతో ప్రస్తుతం మురుగు కాలువల నిర్మాణానికి ఎంతో దోహదపడ్డాయి. రానున్నరోజుల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులుచేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

– బాదెజయశ్రీ శివశంకర్‌రావు, సర్పంచ్ హత్నూర

అభివృద్ధివైపే మేము..


ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు

- ఎమ్మెల్యే సమక్షంలో మూకుమ్మడిగా చేరికలు
- భారీగా వలసలు...
- రైతులకు 24 గంటల ఉచిత కరంట్
- జూన్ నాటికి సాగు, తాగునీరు సిద్ధం
- కాళేశ్వరం పనులు వేగవంతం
- పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే చింతాప్రభాకర్

కొండాపూర్ : అభివృద్ధిని చూసే మేముసైతం అంటూ స్వచ్ఛందంగా టీఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం కొండాపూర్ మండలంలోని అనంతసాగర్, తొగర్‌పల్లి గ్రామాలకు చెందిన 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని, పార్టీలకతీతంగా అభివృద్ధి చేసి చూపించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. అభివృద్ధిని చూసే ప్రజలు స్వచ్ఛందంగా మేముసైతం టీఆర్ఎస్ పార్టీలో చేరుతామంటూ ముందుకురావడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు సమన్వయ సమితి కమిటీల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగనున్నదన్నారు. ఎకరానికి ప్రతి రైతుకు రెండు పర్యాయాలు ఎరువులు, విత్తనాల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వమే రూ.8వేలను పంపిణీ చేస్తుందని వివరించారు. రైతులకు సాగుకు ఇబ్బందులు లేకుండా సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరంట్‌ను అందజేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు ప్రాజెక్టులను పట్టించుకోలేదని, కానీ తెలంగాణ సర్కార్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ప్రారంభించి పనుల వేగవంతానికి పరుగులు తీస్తుందని వివరించారు. ఏడు మాసాలలో 24 గంటలు పనులు చేస్తూ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగుకు, తాగుకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేస్తుందన్నారు. జూన్ నాటికి తెలంగాణ వ్యాప్తంగా సాగు, తాగుకు నీరును సరఫరా చేసేందుకు అన్ని పనులు సిద్ధం చేసిందన్నారు. సింగూరు జలాలను నింపుకుని రైతులకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చన అంశాలను అమలు చేసి ఎన్నో సంక్షేమ పథకాలను విజయవంతం చేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలలో జీవనం గడుపుతున్న పేద కుటుంబాలకు చెందిన పెళ్లీడు పిల్లలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి రూ.75,116 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ పెద్దగా నిలిచారన్నారు.
గత ప్రభుత్వాలు కేవలం రూ.200 పింఛన్లు ఉంటే టీఆర్ఎస్ ప్రభుత్వంలో వృద్ధులకు రూ.1000, వితంతువులకు రూ.1000, ఒంటరి మహిళలకు రూ.1000, వికలాంగులకు రూ.1500 చొప్పున లబ్ధిదారులకు పింఛన్ అందించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఆహారభద్రత కార్డుల విషయంలో గతంలో కుటుంబాలలో ఎంత మంది ఉన్నా 20 కిలోలు మాత్రమే ఇచ్చేవారని, కానీ తెలంగాణ సర్కార్ హయాంలో ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నది గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. అభివృద్ధిలో కొండాపూర్ మండలంలో ఇప్పటి వరకు మిషన్‌కాకతీయ ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 కింద 72 పనులకు గాను రూ.2632.48 కోట్లు, మిషన్ భగీరథ పథకానికి రూ.14.95 కోట్లు, ప్రథమ చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీ 155 మందికి రూ.62లక్షల 83వేలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ 410 మందికి రూ.20.91లక్షలు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రోడ్లకు రూ.63.60 కోట్లతో రోడ్లు వేయించామన్నారు. 170 డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి గాను రూ.10,19,70,000కోట్లతో లబ్ధిదారులకు ఇండ్లను నిర్మించి ఇస్తున్నామన్నారు.
కార్పొరేషన్ పథకాల ద్వారా 180 యూనిట్లకు రూ.250 కోట్లు, చేపల పెంపకానికి రూ.14 కోట్లు, గోదాంల నిర్మాణానికి వందల కోట్లతో పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఏసీడీపీ నిధుల ద్వారా కమ్యూనిటీ భవనాలు నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విఠల్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు అమినోద్దీన్, మండల మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మల్లెపల్లి సర్పంచ్ మాణయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు మల్లాగౌడ్, ఉప సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, ప్రేమానందం, యూత్ మండల అధ్యక్షుడు రాజు నాయక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జలీల్, అంజిరెడ్డి, సడాకుల కుమార్, మాజీ ఎంపీటీసీ రాజు, మాధవరెడ్డి, మాణిక్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రభు, చంద్రమోహన్, రాములు, వెంకట్‌రెడ్డి, భూపాల్‌గౌడ్, బి.జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన సీఐలకు ఎస్పీ అభినందనలు


సీఐలుగా పదోన్నతి పొందిన వారితో ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి రూరల్ /జహీరాబాద్, నమస్తే తెలంగాణ : జిల్లాలోని ఐదు మంది ఎస్ఐలకు సీఐలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సీఐలుగా పదోన్నతి పొందిన ఎస్.శివలింగం, ఎస్.భరత్‌కుమార్, ఆర్.వెంకటేశ్వర్లు, పి.రాజశేఖర్, జి.లాలూనాయక్‌లను ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. ఈ మేరకు పదోన్నతి పొందిన సీఐలకు మూడు నక్షత్రాల గుర్తును వారి భుజాలకు తొడిగి శుభాకంక్షలు తెలిపారు.

జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

సంగారెడ్డి రూరల్ : జిల్లాలో ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 30, 30ఎ పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. పోలీసు యాక్ట్ అమలులో ఉన్న కారణంగా పోలీసుల అనుమతి లేనిది జిల్లా పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, మైకులు పెట్టుకుని తిరగడం, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు, నిరాహారదీక్షలు నిర్వహించకూడదని తెలిపారు. ఎవరైనా దీనిని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ముందస్తు అనుమతి తీసుకుని పైన తెలియజేసిన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

పదవీ విరమణ సహజం...


కుమారస్వామి దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, చైర్ పర్సన్ విజయలక్ష్మి, సభ్యులు, సిబ్బంది

సంగారెడ్డి మున్సిపాలిటీ : పదవీ విరమణ సహజమని, అందులో భాగంగానే సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన కుమారస్వామి పదవీ విరమణ పొందారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అధ్యక్షతన కుమారస్వామి పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జేసీ వాసం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేసే మనిషి కుమారస్వామి అని, సభ్యులకు సహకరించి పురపాలకాన్ని అభివృద్ధి బాటలో నడిపారని తెలిపారు. మున్సిపాలిటీకి ఉత్తమ సేవలు అందించే కమిషనర్‌ను నియమించే విధంగా ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, సీఎం కేసీఆర్‌ల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. సాఫీగా సాగుతున్న మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో నిలిచే విధంగా సభ్యులు తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమైన మిషన్ భగీరథ పనులు 2018 జనవరి వరకు పూర్తయి సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నీరందించనున్నట్లు తెలిపారు. కమిషనర్ కుమారస్వామి ప్రజలకు, మున్సిపాలిటీకి వారధిగా పని చేసిన ఆయనకు, వారి కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరారు.

మున్సిపల్ కమిషనర్‌గా వచ్చేందుకు పోటీ పడుతున్నారు : జేసీ వాసం వెంకటేశ్వర్లు

గతేడాది అక్టోబర్ నుంచి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమారస్వామి పదవీ విరమణ పొంది అందరి మన్ననలు పొందారని, సంగారెడ్డి మున్సిపాలిటీకి కమిషనర్‌గా విధులు నిర్వహించాలంటే భయపడేవారని, కానీ కుమారస్వామి సభ్యులు, ప్రజలతో మమేకమై సేవలందించి ఆ భయాన్ని వీడేవిధంగా ఉత్తమ సేవలందించారని జేసీ వాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో సంగారెడ్డి మున్సిపాలిటీ ముందుకు సాగుతూ అభివృద్ధి బాటలో నిలుస్తుందన్నారు. అనంతరం చైర్ పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపాలిటీలో కమిషనర్‌గా కుమారస్వామి విధులు నిర్వహించి సభ్యులు, ప్రజల మన్ననలు పొందారన్నారు. కమిషనర్ కుమారస్వామి మాట్లాడుతూ తాను వివిధ మున్సిపాలిటీలలో 13ఏండ్ల కాలం కమిషనర్‌గా విధులు నిర్వహించానని ప్రజలు, సభ్యుల సహకారాలతో సమస్యలు లేకుండా చేశానన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ సభ్యులు, సిబ్బందితో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచనల మేరకు విధులు నిర్వహిస్తూ పట్టణంలో సమస్యలు లేకుండా తనవంతు కృషి చేశానన్నారు. ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రూ.కోటి 20లక్షలతో త్వరలో డంప్‌యార్డు నిర్మాణం జరుగుతుందన్నారు. వైకుంఠధామం ఏర్పాటుకు కూడా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో కమిషనర్ కుమారస్వామికి జ్ఞాపికను అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ వీడ్కోలు సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోవర్ధన్‌నాయక్, మున్సిపల్ ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సాబేర్‌అలీ, ప్రభాకర్, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, భువనగిరి కౌన్సిలర్లు, సంగారెడ్డి కౌన్సిల్ సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రానికి మహర్దశ

- రూ.32 లక్షలతో పూర్తి సౌకర్యాలు
- అస్తవ్యస్థంగా ఉన్న కేంద్రానికి ప్రభుత్వం అండ..
- ఆహ్లాదకరంగా మారిన అగ్నిమాపక కేంద్రం



జహీరాబాద్ పట్టణంలోని అగ్ని మాపక కేంద్రం

జహీరాబాద్ రూరల్ : ఆపద కాలంలో ప్రజల ప్రాణాలను కాపాడే అగ్నిమాపక కేంద్రం రూపు రేఖలను రాష్ట్ర ప్రభుత్వం మార్చివేసింది. పట్టించుకునే ప్రభుత్వాలు లేక అస్తవ్యస్థంగా ఉన్నటువంటి అగ్ని మాపక కేంద్రానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంది. గత పాలకులు దశాబ్దాలు గడిచినా అగ్ని మాపక కేంద్రాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. పర్యవేక్షణ లేక పోవడంతో అగ్నిమాపక కేంద్రం పరిసర ప్రాంతం దుర్గంధం వెద జల్లుతుండేది. కేంద్రంలో సరైన వసతులు లేక సంబంధిత సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనేవారు. మురుగు కాలువలు నిండి ముక్కు మూసుకుని వెళ్లే ఈ కేంద్రానికి ప్రభుత్వం పూర్తి మౌలిక సౌకర్యాలు కల్పించడంతో అగ్ని మాపక కేంద్రం ఆహ్లాద కరంగా మారిన తీరుపై ప్రత్యేక కథనం..

జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గత ప్రభుత్వాల హయాంలో జహీరాబాద్ పట్టణంలో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల ప్రాణాలకు ఎప్పుడు ఎలాంటి ముప్పు వాటిల్లినా నేనున్నాని ప్రజలకు భరోసా నిచ్చే అగ్ని మాపక కేంద్రానికి అన్నీ అవస్థలే. సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులతో కొట్టు మిట్టాడే అగ్ని మాపక కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం కష్ట కాలంలో ఆదుకుని అండగా నిలబడింది. అగ్ని మాపక కేంద్రంలో సంప్ లేక దూర ప్రాంతాల నుంచి వ్యవసాయ బావుల్లో, బోర్లల్లో నీళ్లు నింపుకుని వస్తుండే దుస్థితికి ప్రభుత్వం చెక్ పెట్టింది. అగ్ని మాపక కేంద్రానికి ప్రహరీ లే క చుట్టు పక్కల పందులు స్వైర్య విహారం చేస్తున్నా అందులో నుంచే ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లేవారు. మురుగు కాలువలు, మురుగుదొడ్లు లేక దిక్కు లేని పరిస్థితుల్లో రాత్రి విధులు నిర్వహించే సిబ్బంది అష్ట కాష్టాలను ఎదుర్కొనేవారు.

ప్రభుత్వ సహకారం...

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అగ్ని మాపక కేంద్రానికి నీటి సంప్‌కు రూ.2లక్షలు నిధులను కేటాయించడంతో సిబ్బందికి నీటి అవస్థ తప్పింది. నూతనంగా నీటి నిల్వ కోసం సంప్‌ను ఏర్పాటు చేశారు. కేంద్రానికి కావలసిన మరుగుదొడ్లుకు రూ. 2లక్షలు మంజూరు చేయడంతో నూతనంగా మరుగు దొడ్లు నిర్మించారు. రాత్రుల్లో విధులను నిర్వహించే సిబ్బందికి కావలసిన పూర్తి వసతులను కలిపించింది. కేంద్రానికి ప్రహరీ గోడ లేక పోవడంతో ప్రభుత్వం ప్రహరీ నిర్మాణానికి రూ.28 లక్షలు కేటాయించడంతో అగ్ని మాపక కేంద్రానికి చుట్టు పక్కల ప్రహరీ నిర్మించడంతో అగ్ని మాపక కేంద్రానికి కొత్త కళ వచ్చింది. అగ్ని మాపక కేంద్రానికి కావలసిన సిబ్బందిని 16 మందిని నియమించి ప్రభుత్వం ప్రజల ప్రాణాలకు పూర్తి భరోసా కల్పించింది. అగ్ని మాపక కేంద్రంలో ఉన్న ఒకే వాహనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వానికి ప్రజానిదులు తెలపడంతో ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారని సంబంధిత అగ్ని మాపక ఎస్ఐ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. అలాగే విధి నిర్వహణకు అదనంగా మోటర్ సైకిల్‌ను ప్రభుత్వం అందచేయడం జరిగిందన్నారు.

హరితహారంతో అందం..

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకాంగా ప్రవేశ పెట్టిన హరితహారంలో అగ్ని మాపక కేంద్రంలో 168 మొక్కలను నాటారు. నాటిన మొక్కలు పరిరక్షించేందుకు సంబంధిత సిబ్బంది నిత్యం వాటిని రక్షిస్తున్నారు. దీంతో అగ్ని మాపక కేంద్రం పచ్చదనంతో ఆహ్లాద కరంగా మారింది.


అగ్ని మాపక కేంద్రం స్టేషన్


కేంద్రంలో సేంద్రియ ఎరువుతో ఆకు కూరల పండిస్తున్న సిబ్బంది

సేంద్రియ కూరగాయలు...

సేంద్రియ వ్యవసాయంతో కూడిన కూరగాయలను పండించి వాటితో రుచికరమైన వంటలు చేసుకుని ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు సంబంధిత సిబ్బంది. కంది, చెరుకు, పాలకూర, బెండా, మెంతేం, వంకాయ, గోబీ, తదితర కూరగాయలను పండిస్తున్నారు. అగ్ని మాపక కేంద్రం వాతావరణం చూసిన ప్రజలు గతానికి నేటికి ఎంత మార్పు వచ్చిందని ప్రభుత్వాన్ని, సంబంధిత సిబ్బందిని అభినందిస్తున్నారు.

ప్రభుత్వ అండకు మా కృషి..



ప్రభుత్వం అందిస్తున్న పూర్తి సౌకర్యాలకు తోడు మేం కూడా పలు రకాలై మొక్కలను నాటి వాటి ఫలాలు అందుకుంటున్నాం. నిత్యం మొక్కలకు నీరు పోసి రక్షించుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నాం. గత ప్రభుత్వాల హయాంలో పరిస్థితులపై ఎన్ని సార్లు అధికారులకు తెలిపినా పట్టించుకున్న ధాఖలాలు లేక అష్ట కష్టాలు పడ్డాం.

- తర్యానాయక్, కేంద్రసిబ్బంది

పని చేయాలంటే భయంగా ఉండేది...



గత కొన్ని సంవత్సరాల నుంచి ఇక్కడ పని చేయాలంటే భయంగా ఉండేది. ఎలాంటి సౌకర్యాలు లేక అష్ట కష్టాలు ఎదుర్కొన్నాం. ఉండేందుకు కేంద్రంలో సరైన గదులు లేక ఆరుబయట అరుగులపైన రాత్రులు గడిపిన రోజులు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అగ్ని మాపక కేంద్రానికి పూర్తి సౌకర్యాలు కల్పించడం సంతోషంగా ఉంది.

- మహేందర్, సిబ్బంది

కష్టాలు తీర్చిన ప్రభుత్వం



గతంలో చాల కష్టాలు పడ్డాం, రాష్ట్ర ప్రభుత్వం మా కష్టాలను గుర్తించి కేంద్రానికి పూర్తి సౌకర్యాలు కల్పించడం చాలా సంతోషంగా ఉంది. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. ఉండేందుకు రాత్రుల్లో గదులు లేక చాల ఇబ్బంది పడ్డాం. నీటి కోసం వ్యవసాయ బోరు బావుల్లో నీరు తెచ్చుకునే వాళ్లం. అలాంటి ఇబ్బంది ప్రస్తుతం ఏమీలేవు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా కష్టాలు తీర్చింది.

- నర్సింహారెడ్డి, కేంద్రసిబ్బంది

ప్రభుత్వ అండతో ఆదర్శంగా మార్చాం..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాకా అనుకున్నా లక్ష్యాన్ని చేరుకనేందుకు తగిన కృషి చేస్తున్నది. జనవరి, ఫిబ్రవరి మాసంలో శిథిలావస్థకు చేరిన వాహనాన్ని ప్రభుత్వం మార్చి నూతన వాహనాన్ని సమకూర్చుతుండడంతో సమస్యలు తీరినట్లే.

- గోవర్ధన్‌రెడ్డి,
అగ్ని మాపక కేంద్ర ఎస్ఐ

ఇరుకు రోడ్లకు చెక్

- ప్రారంభమైన రోడ్డు వెడల్పు సర్వే
- సాఫీగా సాగనున్న ప్రయాణం

మనూరు : మండల కేంద్రం నుంచి రోడ్డు ఉన్న చి న్న రోడ్లు కావడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు తెలంగాణ ప్రభుత్వం హయాంలో వేగవంతమయ్యాయి. రోడ్డు పూర్తి అయితే నారాయణఖేడ్ నుంచి మండల కేంద్రం మీదుగా బీదర్, జహీరాబాద్‌లకు వెళ్లడానికి సులభంగా ఉంటుంది. గతంలో మనూరు గ్రామంలోంచి రోడ్డు ఉండడంతో ఎదురెదురుగా వహనాలు వచ్చయంటే కనీసం కాలి నడకన కూడా వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయి. వీటన్నింటికీ పరిష్కార మార్గం రోడ్డు వెడల్పు కారణం కావడంతో రోడ్డు విస్థీరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.


రోడ్డు వెడల్పుకు పొలంలో గుర్తులను ఏర్పాటు చేసిన దృశ్యం

ప్రారంభమైన సర్వే...

ఇరుకు రోడ్లకు స్వస్తి చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పలు రోడ్ల పనులు వేగవంతగా పూర్తి చేసి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చేందు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే నారాయణఖేడ్ నుంచి మనూరు మీదుగా బీదర్ వెళ్లే మార్గన్ని విస్తీర్ణ పనులు ప్రారంభించేదుకు చర్యలు చేపట్టింది. మనూర్ గ్రామం వద్ద బైపాస్ రోడ్డు ఏర్పాటుతో స్థానిక ప్రజల ఇబ్బందులు తీరుతాయనే ఉద్దేశంతో బైపాస్ రోడ్డుకు సర్వే కూడా పూర్తి చేసినట్టు అధికారులు పేర్కొంటున్నారు.

సాఫిగా సాగనున్న ప్రాయణం

నారాయణఖేడ్ నుంచి బీదర్, జహీరాబాద్‌లకు ఈ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో వాహనాలు తిరుగుతున్న నేపత్యంలో ప్రభుత్వం డబుల్ రోడ్డు ఏర్పాటు చేయనుండడంతో స్థానిక ప్రజల ప్రాయణం సాఫిగా సాగనుంది.

వీరభద్రస్వామి ఆలయ
ఈవోగా నాగేందర్

గుమ్మడిదల : జిల్లాలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయానికి కార్యనిర్వాహణ కార్యదర్శిగా నాగేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం ఆలయ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ డీ.కృష్ణప్రసాద్ ఈవోగా బాధ్యతలను అప్పగించారు. ఇప్పటి వరకు ఏసీ కృష్ణ ప్రసాద్ ఇన్‌చార్జి ఈవోగా వీరభద్రస్వామి ఆలయానికి సేవలు అందించారు. కాగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈవోలను బదిలీల ప్రక్రియలో భాగంగా ఝరాసంఘం ఆలయంలో ఈవోగా విధులు నిర్వహించిన నాగేందర్‌ను వీరభద్రస్వామి ఆలయానికి ఈవోగా బదిలీ చేసిందని ఏసీ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.


ఆలయ ఈవో నాగేందర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న ఇన్‌చార్జీ ఈవో, ఏసీ కృష్ణప్రసాద్

చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు


ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన స్థలంలో పనులను పర్యవేక్షిస్తున్న రజక సంఘం నాయకులు

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠిచేందుకు భ్రమరాంబ మల్లికార్జున స్వామి రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్మాణ పనుల ఏర్పాట్లు చేపడుతున్నారు. ని ర్మాణపు పనులను రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల నాగేశ్ ప రిశీలించారు. అమీన్‌పూర్‌లో చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పోరాటయోధురాలి విగ్రహం ఏర్పాటు చేస్తుండటం గర్వకారణం అన్నారు. నాటి నిజాం సైన్యం, దొరలపై చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. భావి తరాలకు చాకలి ఐలమ్మ జీవితం గుర్తుండేలా విగ్రహం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రజకుల సమస్యలపైనను ఆయన మాట్లాడారు. ఐక్యతను మించిన బలం లేదని వారితో ఆయన అన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నాగరాజ్, దుర్గయ్య, భిక్షపతి, ఇంద్రకరణ్ గోపాల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు పక్కా భవనాలు


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రంజోల్ గ్రామ పంచాయతీ భవనం

- **అరుగులు, సావిడీలకు ఇక సెలవు,,**
- **పంచాయతీ భవనాలతో తొలిగిన కష్టాలు**
- **ప్రారంభానికి 2 పంచాయతీ భవనాలు సిద్ధం**
- **10 పంచాయతీ భవనాలు మంజూరు**

జహీరాబాద్ రూరల్: పాలకులు మారినా ప్రభుత్వాలు మారినా పంచాయతీ భవనాలు మారలేదు, చెట్ల అరుగులు గ్రామ నడిబొడ్డున ఉండే సావిడీల్లో పంచాయతీలు సభలు సమావేశాలు నిర్వహించే కాలానికి రాష్ట్ర ప్రభుత్వం రూపు రేఖలు మార్చేస్తుంది. తెలంగాణ రాష్ట్రా ఆర్భావానంతరం పల్లెలే పట్టుకొమ్మలు అని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పంచాయతీకి పక్కాభవనం ఉండాలని రూపాయలు లక్షల విలువ చేసే పంచాయతీ భవనాలు మంజూరు చేస్తూ నిర్మిస్తుంది.గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నాటి కంటే నేడు ప్రజలకు సుపరిపాలన అందించే లక్ష్యంతో ప్రజలు కూర్చునేందుకు విశాలమైన గదులతో కూడిన పంచాయతీ భవనాల నిర్మాణం సిద్ధం చేస్తున్నది. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా మార్చుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న నూతన పంచాయతీ భవనాలపైన ప్రత్యేక కథనం

కాలం మారుతున్నది, కాలానికి అణుగుణంగా ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోరుతు గ్రామీణ ప్రాంతాల్లోని పంచాయతీలకు ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మించి అందిస్తుంది. ప్రభుత్వం విడతల వారిగా ప్రతీ గ్రామ పంచాయతీకి పక్కా భవనాలను మంజూరు చేస్తుంది. ఉమ్మడి జహీరాబాద్ మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత ప్రభుత్వాల హయాంలో పంచాయతీలకు ఒకటో రెండో వేళ్ల మీద చెప్పోచ్చే ప్రభుత్వ భవనాలు మాత్రమే ఉండేవి. రాష్ట్ర ఆవిర్భావానంతరం ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలకు శ్రీకారం చుట్టింది. మండల పరిధిలోని రంజోల్ గ్రామంలో ఆర్‌జీపీఎస్‌ఏ కింద 13.5 లక్షలు నిధులను కేటాయించింది. నిధుల లేమి రావడంతో జిల్లా పరిషత్ నిధుల కింద రూ.4 లక్షలను రూ.6 లక్షలను గ్రామ పంచాయతీ కింద విడుదల చేయడంతో పంచాయతీ భవనం ప్రస్తుతం ప్రారంభానికి సిద్ధంగా మారింది. అలాగే పస్తాపూర్ గ్రామ పంచాయతీకి రూ. 12 లక్షలు కేటాయించడంతో పాటు అదనంగా గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ. 10 లక్షలను విడుదల చేసింది. పంచాయతీ భవన నిర్మాణం పూర్తి కావడంతో ఇది ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అలాగే దనసిరి గ్రామ పంచాయతీకి నిధులు విడుదల చేయడంతో నిర్మాణం పూర్తి చేసుకుని ఆ గ్రామ ప్రజలు ప్రారంభోత్సవం నిర్వహించి సభలు సమావేశాలు అందులోనే నిర్వహించడం జరుగుతుంది. విశాలమైన గదులు ఉండేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వం భవనాలను నిర్మించి ప్రజల కల సకారం చేస్తుంది.


నూతన పంచాయతీ భవనంలోని సమావేశ మందిరం

అదనంగా 10 గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు

ప్రభుత్వం ప్రజల కలను సాకారం చేసేందుకు అదనంగా 10 గ్రామ పంచాయతీలకు నూతనంగా ప్రభుత్వం పంచాయతీ భవనాలను మంజూరు చేయడం జరిగింది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పది గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీ భవనానికి రూ.13 లక్షల చొప్పున కేటాయించింది. 1. మొగుడంపల్లి, 2. కొత్తూరు(బి),3. ఇప్పెపల్లి,4.బూచినెల్లి,5.గోటిగార్‌పల్లి,6. హుగ్గెల్లి,7. జాడిమల్కాపూర్,8. మన్నాపూర్,9. రాయిపల్లితాండా,10.శేఖపూర్ గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేసింది.ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పంచాయతీ భవనాల్లో పంచాయతీల తీర్మానాలతో కొన్ని పంచాయతీలు పనులను ప్రాంభించడం జరుగుతుంది.

తీరుతున్న ప్రజల చిరకాల స్వప్నం

పంచాయతీలకు పక్కా భవనాలు లేక ఉన్నా ఇరుకైన సామూహిక భవనం లేదా గ్రామ పెద్ద అరుగులపైనో,గ్రామ నడిబొడ్డున ఉండే సావిడీల్లో ప్రజల సమస్యలను పరిష్కరించుకునేవారు. నేల పైన కూర్చుకుని వాదోపవాదాలు జరుపుకునే వారు. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ ఎండకు ఎండుతూ వానకు నానుతూ సమస్యలు పరిష్కరించుకునే రోజులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టింది. ప్రజల కల సకారం చేసేందుకు రూ. లక్షలు ఖర్చు చేసి ప్రజల కలలను తీరుస్తుంది. ప్రతీ పంచాయతీకి పక్కా భవనం ఉండేలా తగిన చర్యలను వేగవంతం చేస్తుంది. పక్కా భవనం లేని పంచాయతీలను గుర్తించి పంచాయతీ భవన నిర్మాణాలను చేపట్టాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారి చేయడం జరిగింది. దీంతో పూర్తి కావచ్చిన కొన్ని పంచాయతీ భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి..

ప్రభుత్వ కృషి సత్ఫలితాలను ఇస్తున్నది



గత ప్రభుత్వాలను పోల్చుకుంటే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలితాలు చాల బాగున్నాయి. గతంలో చెట్ల కింద అరుగుల పైన అలాగే సావిడీల్లో సభలు, సమావేశాలు నిర్వహించే వారు. దీంతో గ్రామ పెద్దకు మాత్రమే కుర్చీ ఉండేది. మిగతా వారంతా నేలపైన ఎండలో నిలబడే వారు. ఎంత సేపు మీటింగ్ పెట్టినా అట్లాగే మర్యదకు నిలబడేవాళ్లం, దీంతో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రతీ గ్రామ పంచాయతీకి విధిగా పంచాయతీ భవనం ఉండేలా చేయడం చాల గర్వంగా ఉంది

– రవీందర్‌రెడ్డి , రంజోల్ గ్రామస్తుడు

ప్రభుత్వానికి ప్రజలు రుణపడి ఉంటారు



ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న గ్రామాల అభివృద్ధి కండ్ల ముందు కనబడుతుంటే ప్రజలు సంతోషంలో మునిగి తేలుతున్నారు. గ్రామంలో ఇండ్ల ముందు సీసీ రోడ్లు మురుగు కాలువల నిర్మాణంతో ప్రజలు ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటారు..ప్రజల చెంతకే పరిపాలన చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంటుందని గ్రామ ప్రజలు ఒకరి కొకరూ ఆలోచించు కుంటున్నారు. మా గ్రామానికి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి మేము ఎంతో రుణపడి ఉంటాం.

– భీం శంకర్, రంజోల్ గ్రామస్తుడు

విడుతల వారీగా మంజూరు



ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు లేని వాటికి గుర్తించి నూతనంగా ఎన్‌ఈజీఎస్ నిధులను మంజూరు చేయడం జరిగింది. ఉమ్మడి మండలంలో 33 గ్రామ పంచాయతీలకు గాను విడతల వారీగా పంచాయతీ భవనాలను మంజూరు చేస్తుంది. మూడేండ్ల నుంచి పంచాయతీ భవనాలను మంజూరు చేస్తూనే ఉంది. కొన్ని పూర్తి కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మలి విడుతగా 10 మంజూరు చేసింది .ఆయా గ్రామ పంచాయతీల తీర్మానంతో పనులు ప్రారంభించడం జరుగుతుంది.

– కోటేశ్వర్‌రావు, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ

మంచి పనిని ప్రభుత్వం ముందుగా చేస్తుంది



మేము సూసిన కాడికి గతంలో గ్రామ పంచాయతీ భవనాలు లేక అరుగులపైనే మాట్లాడుతుండేవారు. లేదా కమ్యూనిటీ భవనాలల్లో సభలు సమావేశాలు నిర్వహించేవారు. దీంతో గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగేది. మీటింగు అయినంతసేపు ప్రజలంతా నిల్చునే ఉండేవారు. ప్రస్తుతం అలాంటిదేమి లేదు కొత్తగా పెద్దగా పంచాయతీ భవనాలు ప్రభుత్వం కట్టడంతో చాలా సంతోషంగా ఉంది. నేను సర్పంచు చేసే సమయంలో ఇవి కావడం చాలా ఆనందంగా ఉంది.

– మానేమ్మ ః సర్పంచ్ ,రంజోల్

అభివృద్ధి బాటలో రాయికోడ్ మండలం


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న బాబూమోహన్ (ఫైల్)

- **రూ. 18 తో బొగ్గులంపలి ప్రాజెక్టు ఎత్తిపోతల పనులు**
- **రూ.10.26 కోట్లతో మిషన్ కాకతీయ పనులు పూర్తి**
- **55 కోట్లతో నాలుగో విడుత మిషన్ కాకతీయ పనులకు ప్రతిపాధనలు**
- **రూ.43 కోట్లతో మిషన్ భగీరథ పనులు**
- **రూ. 2.50 కోట్లతో తారురోడ్ల నిర్మాణం**
- **సబ్సిడీపై యంత్ర పరికరాలు సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు**

రాయికోడ్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు పలు సంక్షేమ,అభివృద్ధి పనులను చేపట్టింది.గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో పనులను అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ ప్రత్యేక కృషితో రాయికోడ్ మండలాని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దారు. రాయికోడ్ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు....

బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం

అన్నదాతల పొలాలకు సాగు నీరు అందించి బీడు భూములను సస్య శ్యామలంగా మార్చేందుకు తగిన చర్యలు తీసుకుంటోంది. మండల పరిధిలోని బొగ్గులంపల్లి గ్రామ శివారులో ని బొగ్గులంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా రైతుల పొలాలకు సాగు నీరు అందించేందుకు ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రాజెక్టు పరిధిలోని బొగ్గులంపల్లి ,నాగాన్ పల్లి, రాయిపల్లి(సీ), కర్చల్, ఇందూర్ తదితర గ్రామాలలోని రైతుల 2600 ఎకరాల భూములలో సాగు నీరు అందించేందుకు ప్రణాళికలు తయారు చేసి ప్రాజెక్టు ప్రారంభించారు.

మిషన్ కాకతీయలో 15 చెరువులలో పనులు పూర్తి

మండల పరిధిలో వివిధ గ్రామాల్లో మొదటి విడత మిషన్ కాకతీయ కింద 5 చెరువులకు రూ.1 కోటి 30 లక్షలతో చెరువులతో పనులు పూర్తి చేశారు. రెండో విడత మిషన్ కాకతీయ కింద 10 చెరువులకు రూ. 1 కోటి 32 లక్షలతో పనులు పూర్తయ్యాయి. మూడో విడతలో 24 చెరువల మరమ్మతులకు 10.94 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పనులు పూర్తియిన చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయి. రాయికోడ్ మండలంలో మిషన్ కాకతీయ పనులు పూర్తిఅయితే 3000 ఎకరాలకు సాగు నీరు అందుతుంది.

మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ తాగునీరు

ప్రతి ఇంటికీ తాగునీరు సరఫరా చేసి మహిళల కష్టాలు దూరం చేసేందుకు సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకంను ఏర్పాటు చేసి ట్యాంకులు, పైపులైన్‌లు నిర్మిస్తున్నారు. మంజీరా నది నుంచి తాగునీటిని సరఫరా చేసి రాయికోడ్ మండల గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు రూ.43 కోట్లుతో పనులు చేస్తున్నారు. రూ.43 కోట్లుతో 35 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు పనులు జోరుగా సాగిస్తున్నారు. రాయికోడ్ మండలంలోని పాంపాడు గ్రామం వద్ద మంజీరా నదిలో ఇన్‌టెక్ లెవల్ నిర్మాణం చేస్తున్నారు. మంజీరా నదిలో సంపు హౌస్ నిర్మించి, మహబాత్‌పూర్ శివారులో ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేస్తున్నారు. ఫిల్టర్ బెడ్‌లో మంజీరా నీటిని ఫిల్టర్ చేసి పైపులైన్ ద్వారా రాయికోడ్ సంపునకు తరలిస్తారు. అక్కడి నుంచి కప్పాడు చౌరస్తాలో నిర్మించిన ట్యాంకులోకి నీరు సరఫరా చేస్తారు. పాంపాడు నుంచి రాయికోడ్ మండలంలోని గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు 79 కిలో మీటర్‌లు పైపులైన్‌లు వేశారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు 8200 నల్లా కలెక్షన్లు ఇవ్వడానికి పనులు వేగవంతం చేస్తున్నారు.

గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణం

గ్రామీణ ప్రాంతలలో ప్రజలకు మెరుగైన రోడ్లు వేయడం ప్రభుత్వ ధ్యేయం. గత పాలకుల నిర్లక్షంతో గ్రామీణ ప్రాంతాల రోడ్లుకు కనీసం మరమ్మతులకు నోచుకోని స్థితికి చేరుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం శిథిలావస్థకు చేరుకున్న రోడ్లను గుర్తించి వాటి నిర్మాణనికి అవసరమైన నిధులను మంజూరు చేసింది. మండల పరిధిలోని 18 గ్రామాల్లో రూ.98 లక్షలతో 2400 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం పనులు వివిధ దశలలో జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తియితే గ్రామాల్లో మురుగు, బురుద మాయమై సీసీ రోడ్లుగా మారుతాయి.

గ్రామాలను కలుపుతూ తారురోడ్లు

మండల పరిధిలోని వివిధ గ్రామాలను కలుపుతు 12 లింక్ రోడ్డులను రూ.2.50 కోట్లతో తారురోడ్లుగా మార్చారు. దీంతో గ్రామాల మధ్య రాకపోకలు సాఫీగా సాగుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు రూ.35 కోట్ల రుణమాఫీ, రూ.3.15 కోట్ల పంట నష్ట పరిహారం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని 7119 మంది రైతులకు తెలంగాణ ప్రభుత్వం రూ.35 కోట్ల బ్యాంక్ రుణాలను మాఫీ చేసింది. నాలుగు విడుతలుగా 100 శాతం రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 2016-17కు పంటలు నష్ట పోయిన 14574 మంది రైతులకు పంట నష్ట పరిహారం కింద రూ.3.15 కోట్లు రైతుల బ్యాంక్ వ్యక్తిగత ఖాతాల్లో జమచేసింది.

మత్స్యకారులకు మంచి రోజులు..

మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుంది. మండల పరిధిలోని వివిధ గ్రామ శివారులో ఉన్న చెరువులలో 60 లక్షల రావు, కట్లు, బంగారుతీగ రకం చేపపిల్లలను వదిలారు.

సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్



For Feedback... vijetha.nt@gmail.com

విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహలన్
3) మార్వల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెట్టర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్లమన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్లమన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ టూల్స్‌ను గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధానతత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలికల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్డినాండ్ టోనీస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖి

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆరోగ్యం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) ఆర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కింది వాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2) 2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1) 7 2) 8 3) 9 4) 10

5. చుట్టు స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - ఆఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజెల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మిథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్‌పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజెనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలీబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1

Hurrah! We won the match

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

JUNIOR INTER ENGLISH

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel 2) Sight 3) Saw
4) Walk 5) Calm 6) Alms
7) Fight 8) Malign 9) Eight
10) Neighbour 11) High 12) Knees
13) Show 14) Hour 15) Frown
16) Answer 17) Dawn 18) Eighty
19) Soften 20) Night 21) Balm
22) Often 23) Foreign 24) Arms
25) Neighbour 26) Tomb 27) Dawn
28) Knife 29) Hour
30) Column
31) Wrote 32) Match 33) Hour
34) Poignant 35) Reign 36) Tomb
37) Laughter 38) Morning 39) Eight
40) Grow 41) Morning
42) Growth 43) Down
44) Neighbour 45) Warm 46) Saw
47) Custard 48) High 49) Chalk
50) Ought 51) Surprise
52) Overwhelm 53) Tomorrow
54) Yesterday 55) Sown

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

Mention the number of syllables in any four of the following words

1. family 2. Reign
3. One
4. Alas 5. Natural
6. Greeting 7. Clearly
8. Arrive 9. Knit
10. Snow 11. Sharp
12. Perpetrate 13. Avidly
14. Relentless 15. Important
16. Pleasure 17. Freeze
18. Mould 19. Disconcerted
20. tournament 21. Friend
22. Eighteen 23. Synonym
24. Absolute 25. Agitate
26. Quick 27. Insolently
28. Knight 29. Tiger
30. Fuming 31. Measly
32. Googly 33. Moral
34. Ridiculous 35. Delightfully
36. mother 37. Friendly
38. Dictation
39. Corporation
40. Together 41. Moral
42. Praying 43. Arrive
44. Prepare 45. Widow
46. Forgo 47. Scrutiny
48. Stumping 49. Eye ball
50. Spurious 51. Staunch
52. Liberty 53. Friendliest

key

Silent consonants

1. Knee- k 2. Sight- gh
3. Saw- w 4. Walk- l
5. Calm- l 6. Alms- l
7. Fight- gh 8. Malign- g
9. Eight- gh 10. Neighbor- gh, r
11. High- gh 12. Knees- k
13. Show- w 14. Hour- h
15. Frown- w 16. Answer- w
17. Dawn- w 18. Eighty- gh
19. Soften- t 20. Hight- gh
21. Balm- l 22. Often- t
23. Foreigh- g 24. Arms- r
25. Neighbor- gh, r 26. Tomb- b
27. Dawn- w 28. Knife- k
29. Hour- h 30. Column- n
31.Wrote- w, e 32. Match- t
33. Hour- h 34. Poignant- n
35. Reign- g 36. Tomb- b
37. Laughter- gh, r 38. Morning- r
40. Eight- gh 41. Grow- w
42. Growth- w 43. Down- w
44. Neighbour- gh, r 45. Warm- r
46. Saw- w 47. Custard- r
48. High- gh 49. Chalk- l
50. Ought- gh 51. Surpise- r, e
52. Overwhelm- h 53. Tomorrow- w
54. Yesterday- y, r 55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3 2. reign-3
3. One-1 4. Alas-2
5. Natural-3 6. Greeting-2
7. Clearly-2 8. Arrive-2
9. Knit-1 10. Snow-1
11. Sharp-1 12. Perpetrate-4
13. Avidly-3 14. Relentless-3
15. Important-3 16. Pleasure-2
17. Freeze-1 18. Mould-1
19. Disconcerted-4
20. tournament-3
21. Friend-1 22. Eighteen-2
23. Synonym-3 24. Absolute-3
25. Agitate-3 26. Quick-1
27. Insolently-4 28. Knight-1
29. Tiger-2 30. Fuming-2
31. Measly-2 32. Googly-2
33. Moral
34. Ridiculous-4
35. Delightfully-4 36. mother-2
37. Friendly-2 38. Dictation-3
39. Corporation-4 40. Together-3
41. Moral-2 42. Praying-2
43. Arrive-2 44. Prepare-2
45. Widow-2 46. Forgo-2
47. Scrutiny-3 48. Stumping-2
49. Eye ball-2 50. Spurious-3
51. Staunch-1 52. Liberty-3
53. Friendliest-3

ఏండ్ల నాటి సమస్యలకు తెర..!



భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

సంగారెడ్డి రూరల్ : ఒకప్పుడు అన్నదాతలు సొంత భూములు కలిగి ఉన్నా, అవి తమపేర ఉన్నాయో, లేదా ఏమైనా కబ్జాకు గురయ్యాయో కూడా తెలిసేది కాదు. ఒకవేళ తమ భూములకు సంబంధించినవి ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం మాత్రం శూన్యమే. పేరుకే భూములు రైతన్నలదిగా ఉండేది. సొంత భూమి ఉన్నా తమది కాదన్న బాధ ఆ రైతుల్లో ఉండేది.

ఎంతో గొప్ప కార్యక్రమం...



టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ఎంతో గొప్ప కార్యక్రమం. అధికారులే నేరుగా గ్రామాలకు వచ్చి రైతు ఖాతాలకు సంబంధించి సమస్యలను తెలుసుకుని వాటి అక్కడికక్కడే పరిష్కరించడం చాలా బాగుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలల్లో ఉన్న రైతులకు సంబంధించి అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయి. ఎంతో సంతోషంగా ఉంది.

– ఇర్గిపల్లి నర్సింహులు, సర్పంచ్, కలివేముల

అయితే టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే సంగారెడ్డి, కంది మండలాల్లోనే ఆయా గ్రామా ల్లో అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేసి వారికి 1బీ పత్రాలను అందజేసి సమస్యలను గుర్తించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించి అన్నదాతల ముఖాల్లో ఆనందాన్ని తీసుకొచ్చారు. అయితే కంది మండలంలోని కలివేముల గ్రామంలో సర్వే నెం.271లో గల 8 ఎకరాల ఇనాం భూమి అప్పట్లో రైతులకు అందజేసింది. అయితే గత 25-30 సంవత్సరాల నుంచి ఆ భూమి కొన్ని సమస్యల కారణంగా రైతులకు అందకుండా పోయింది. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా స్థానిక తసహీల్దార్ గోవర్దన్ ఆధ్వర్యంలో కలివేముల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో రైతు లు వారి సమస్యను అధికారులకు మొరబెట్టుకున్నారు.

దీంతో ఆ సమస్య అధికారులు పరిష్కరించి వెంటనే అట్టి భూములకు సంబంధించిన పట్టా పాసుపుస్తకాలను వారికి అందజేశారు. భూములు అందుకున్న 14 కుటుంబ రైతన్నలు ఆనందంతో గంతులేశారు. తాతల కాలం నాటి నుంచి అందని భూమి భూ రికార్డుల ప్రక్షాళన ద్వారా తిరిగి తమ అందడం ఎంతో ఆనందంగా ఉందని, భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం చాలా బాగుందని రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి గ్రామంలో ఏదో ఒక సమస్యతో భూములకు దూరమైన రైతన్నలకు అధికారులు వాటి సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించి వారి భూములు వారికి అందజేశారు. ఉమ్మడి మండలాల్లోని ఆయా గ్రామాల రైతులకు ప్రస్తుతం అన్ని భూ సమస్యలు పరిష్కరించడంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మెచ్చుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ఎంతో బాగుంది.



27ఏండ్ల సంది మా భూమి కోసం మస్తు తిరిగినం. గిప్పుడు సర్కార్ భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం చేపట్టడంతో అధికారులు మాతానికొచ్చే మాకు సంబంధించిన మా భూమి మాకు వచ్చేలా చేసింద్రు. నా ఎకరా భూమికి సంబంధించిన పాసుపుస్తకం కూడా ఇచ్చింద్రు. ఏండ్ల సంది తెగని పంచాయతీ ఇప్పుడు తెగింది. సర్కార్‌కు మేం రుణపడి ఉంటాం.

– బక్కి నర్సింహులు, రైతు, కలివెముల

చాలా సంతోషంగా ఉంది..



తాతల కాలం నుంచి మా భూములు మాకు వచ్చేలా చూడమని అధికారుల చుట్టూ తిరిగినం. కానీ ఎవరు పట్టించుకోలేదు.

ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక టీఆర్ఎస్ సర్కార్ మా బాధను దృష్టిలో పెట్టుకుని భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం చేపట్టడం బాగుంది. ఈ కార్యక్రమం ద్వారానే అధికారులే మాతానికొచ్చి మా భూములు మాకొచ్చెలా చేసింద్రు. సీఎం కేసీఆర్ మంచిపని చేసిండు. ఆయన సల్లంగుండాలి.

– బక్కి రాములు, రైతు, కలివెముల

గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డికి

ఉత్తమ రైతు అవార్డు



నరహరిరెడ్డికి ఉత్తమ రైతు అవార్డు అందజేస్తున్న మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఈటల రాజేందర్

సంగారెడ్డి రూరల్ : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డికి ఉత్తమ సేంద్రియ సాగు రైతు అవార్డును మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాలలో సేంద్రియ సాగు చేస్తున్న రైతులకు జిల్లా వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మంత్రులు అవార్డును అందజేశారు. అలాగే మాడ్గి గ్రామానికి చెందిన అంజిరెడ్డి కూడా ఈ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా నరహరిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేంద్రియ సాగుపై అవగాహన కలిగి సేంద్రియ పద్ధతి ద్వారానే పంటలు సాగుచేయాలని సూచించారు. మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డిల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బూత్ కమిటీ సమావేశాలు

కొండాపూర్ : మండల పరిధిలోని గంగారం, మాందాపూర్ గ్రామాల్లో ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య అధ్యక్షుడు బూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అన్ని వర్గాలకు వివిధ కార్యక్రమాల ద్వారా సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని ఈ విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కేంద్రం ప్రవేశపెట్టే అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత బీజేపీ కార్యకర్తలదేనన్నారు. 2018 ఓటరు జాబితాలో గ్రామాలల్లో అనేక మంది పేర్లు గల్లంతు అయ్యాయని, అధికారులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తిరిగి వారి పేర్లను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, కిషోర్ కుమార్, ఆంజనేయులు, బ్రహ్మం, రమేశ్, రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్, బాలనాథ్‌రెడ్డి గోవర్ధర్‌రెడ్డి, భిక్షపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సన్నద్ధం



గంగారం పాఠశాలలో ప్రత్యేక తరగతులలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులు

కొండాపూర్ : పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఏ పాఠశాలల్లో చూసినా అప్పుడే పరీక్షల వాతావరణం కనబడుతున్నది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రోజూవారి వేళలను పాటిస్తూనే పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి 9.30 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు, ఆదివారం కూడా రోజూ వారీగా పాఠశాలలకు వస్తున్న విధంగానే ఉపాధ్యాయులు పదోతరగతి విద్యార్థులకు ఆ రోజు ప్రత్యేక తరగతులు తీసుకుని వారిని ప్రోత్సహిస్తున్నారు. అత్యధిక జీపీఏ సాధించేలా విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఈ స్పెషల్ తరగతులు అక్టోబర్ నుంచే ప్రారంభమైనట్లు మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తెలుపుతున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారుబడిలో చదివే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కొండాపూర్ మండలంలో 11 ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉన్నాయి. ఇందులో సుమారు 630 మంది విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నారు.

మెరుగైన ఫలితాల కోసం ఆరాటం..

టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నది. పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి విద్యావ్యవస్థను గాడిన పెట్టింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సబ్జెక్టుల్లో రాణించేందుకు తర్ఫీదు ఇస్తున్నారు. పదోతరగతి విద్యార్థులను గ్రూపులుగా విభజించి స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం మండలంలోని కొన్ని పాఠశాలల్లో అల్పాహారం అందిస్తున్నారు. సబ్జెక్టుల వారీగా మ్యాథ్స్, సైన్స్, ఇంగ్గిష్ సబ్జెక్టులోనూ విద్యార్థులకు ఇబ్బంది రాకుండా పాఠాలు చెబుతున్నారు. వెనుకబడిన విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు చెబుతుండటంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సర్కారు బడిలో చదివే విద్యార్థులు మంచి జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు శ్రమిస్తున్నారు. ఉపాధ్యాయులుగా కాకుండా విద్యార్థులకు స్నేహితుల వలే మెలుగుతుండటంతో త్వరగా పాఠాలు అర్థం చేసుకునే వీలుంటుందని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. ట్రిబుల్ ఐటీ, పాలిటెక్నిక్, రెసిడెన్షియల్ కళాశాలల్లో సీట్లు పొందేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నారు. పరీక్షల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెంచకూడదని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. చదువుతో పాటు విద్యార్థులకు ఆట పాటలు ఎంతో కీలకం. ప్రేమగా విద్యాబోధన అందిస్తే చదువుపై విద్యార్థుల భయాన్ని తొలిగించి ఆత్మస్థైర్యం పెరిగి మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు భావిస్తున్నారు.



గ్రూపులుగా చదువుకుంటున్న విదార్థునులు

ఉపాధ్యాయులంతా ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు...



ఉపాధ్యాయుల సహకారంతో స్పెషల్ క్లాసులు విజయవంతంగా నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నాం. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్నాం. గతం కంటే ఈ సారి వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రయత్నం చేస్తున్నాం.

– భీంసింగ్, ఎంఈవో

మంచి మార్కులు సాధిస్తా..



రోజు ప్రత్యేక తరగతులు చెబుతున్నారు. అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు వచ్చేలా చదవుతున్నా. ప్రత్యేక తరగతులతో పాఠాలు బాగా అర్థమవుతున్నాయి. మాకు పాఠ్యపుస్తకాలల్లో వచ్చే అనుమానాలను మా సార్లు మళ్లీ మళ్లీ చెబుతూ వాటిపై వివరంగా అర్థమయ్యే విధంగా చెబుతున్నారు.

– హరీశ్వర్‌రెడ్డి, పదోతరగతి విద్యార్థి

కొనసాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలు


మరుగుదొడ్లు నిర్మిస్తున్న దృశ్యం

కంగ్టి: మండలపరిధిలోని చౌకన్‌పల్లి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో మొత్తం 300 కుటుంబాలుండగా స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామానికి 25 0 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. గత వారం రోజుల క్రితం అధికారులు మంజూరైన ఇంటి ఆవరణల్లో ముగ్గులు వేయగా 50 మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇప్పటివరకు 25 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యిందని గ్రామసర్పంచ్ జగదేవీరాజు పాటిల్ ఆదివారం తెలిపారు. మిగితా 25 మరుగుదొడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వీటి నిర్మాణం వారంరోజుల్లో పూర్తిచేసి మిగితా 50 మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంతో మహిళల ఆత్మగౌరవం పెంపొందుతుందని చెప్పారు. రానున్న నెల రోజుల్లో వందశాతం మరుగుదొడ్లను పూర్తిచేస్తామని ఆమె వెల్లడించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులైన వారు పొందాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన తోట్ల శేకవ్వకు కల్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన రూ.75,116 ల చెక్కును స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెండ్లి బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మచైర్మన్ దిలీప్‌కుమార్, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్, గ్రామసర్పంచ్ పరమేశ్, నాయకులు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం...

ఖతర్ దేశం పర్యటించి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని కంగ్టి మండలం బోర్గి గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గ్రామ టీఆర్‌ఎస్ నాయకులు అబ్రహం, సంగారెడ్డి, చిమ్నిబాయి తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం దగ్ధం

కంగ్టి: మండలకేంద్రమైన కంగ్టిలో పశుగ్రాసం దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఏడురే సిద్రామ్‌కు చెందిన గ్రామపొలిమేరలో పశుగ్రాసంతోపాటు కట్టెలు తదితర సామగ్రి ఉంది. కాగా శనివారం రాత్రి ప్రమాదవశాత్తు పశుగ్రాసంతో పాటు కట్టెలు దగ్ధమయ్యాయని బాధితుడు తెలిపారు. పశుగ్రాసం, కట్టెల విలువ సుమారు రూ.30 వేల వరకు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరారు. విషయాన్ని తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

పారిశుద్ధ్య సమస్య పరిష్కరించాలి


స్థానికులతో మాట్లాడుతున్న సాయిరాం

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: దత్తాత్రేయ కాలనీలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను అధికారులు పరిష్కరించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సాయిరాం అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీ బీజేపీ నాయకులు పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో తీవ్రమైన రీతిలో పారిశుద్ధ్య సమస్య ఉందని కాలనీవాసులు తెలిపారు. మురుగు కాల్వలు లేని కారణంగా మురికి నీరు ఇండ్ల మధ్య వచ్చి చేరుతుందని, తద్వారా దుర్వాసన, దోమల వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే కాలనీల్లోని సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామన్నారు.

ఉచితంగా మధుమేహం పరీక్షలు

కల్హేర్: మండలంలోని బాచేపల్లి గ్రామంలో ఎంపీ బీబీపాటిల్ సౌజన్యంతో హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు మునీర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఈ రోజుల్లో మధుమేహం అధికంగా వస్తుందన్నారు. గ్రామానికి చెందిన 150 మందికి పరీక్షలు చేపట్టగా 15 మందిలో మధుమేహం ఉన్నట్లు పరీక్షలో తేలిందన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్, సంగయ్య, కాల్వ అంజిరెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు గాలి కుంటు టీకాలు


పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న దృశ్యం

మనూరు: సీజనల్ వ్యాధుల నివారణకు పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరుగుతుందని పశువైద్యాధికారి వీరేశం తెలిపారు. ఆదివారం నాగల్‌గిద్ద మండల పరిధిలోని వల్లూర్ గ్రామంలో పశువులకు గాలి కుంటు టీకాల కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి టీకాలను వేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ఆయా గ్రామాల రైతులు సకాలంలో స్పందించి పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలన్నారు. టీకాల వల్ల పశువులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగణపతి, గ్రామ సర్పంచ్ పండరి, పీఎస్‌సీఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి, ఎంపీటీసీ సుందరమ్మ, సిబ్బంది సంగప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సౌజన్యంతో అయ్యప్ప పడిపూజ

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: జనవరి 1వ తేదీన నారాయణఖేడ్‌లో స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దంపతుల సౌజన్యంతో అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించనున్నట్లు అయ్యప్ప గురుస్వామి అశోక్ శెట్కార్ ఆదివారం తెలిపారు. ఈ పూజా కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటలకు గురుస్వామి అశోక్ శెట్కార్ ఫాంహౌజ్‌లో నిర్వహించనున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అయ్యప్ప స్వాములు పాల్గొననున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పడిపూజ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల స్వచ్ఛభారత్


రోడ్డు శుభ్రపరుస్తున్న విద్యార్థులు

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: నారాయణఖేడ్ మండలం తుర్కపల్లిలో ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులచే నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో ఆరవ రోజైన ఆదివారం విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు గ్రామంలోని వీధులను శుభ్రం చేయడంతో పాటు పలు చోట్ల పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలిగించి చదును చేశారు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం ఉస్మానియా యూనివర్శిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ చంద్రు తుర్కపల్లి ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని సందర్శించినట్లు స్థానిక ప్రోగ్రాం అధికారి విష్ణు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ద్వారా విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

బ్రాహ్మణ భవన్ కోరుతూ..

ఎమ్మెల్యేకు వినతి


వినతిపత్రం అందజేస్తున్న సంఘం బాధ్యులు

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: నారాయణఖేడ్‌లో బ్రాహ్మణ భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. భవనం కోసం స్థలం కేటాయించడంతో పాటు నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. బ్రాహ్మణులు నిర్వహించే సామూహిక కార్యాలు, సంఘం కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువైన భవనం లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు చిన్ని మధుకర్, రమేశ్, కొల్వి గురురాజ్, మనోజ్‌జ్యోషి, గురుజ్యోషి, రాధాకృష్ణ, సురేశ్, చంద్రకాంత్, సంతోశ్ దేశ్‌పాండే, సతీశ్ దేశ్‌ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం అందరికీ కలిసిరావాలి..



నూతన సంవత్సరం అన్నివర్గాల ప్రజలకు కలిసిరావాలి. ప్రజలందరూ సుఃఖసంతోషాలతో జీవించాలి. రైతులకు సకాలంలో పంటలు చేతికి వచ్చి ఆర్థిక పరిపుష్టి సాధించాలి. రైతులకు, వ్యాపారులకు, కులవృత్తుల వారికి ఈ సంవత్సరం లాభాదాయకంగా ఉండాలి. నూతన సంవత్సర వేళ ప్రజలు వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి

కొత్త సంవత్సరానికి అక్షరమాలతో స్వాగతం

నూతన సంవత్సరానికి విద్యార్థులు అక్షరమాలతో స్వాగతం పలికారు. మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 2018అక్షర రూపాన్ని విద్యార్థులు నిర్మించి కొత్త సంవత్సరానికి విన్నూత్న స్వాగతం పలికారు.

– జిన్నారం





అరచేతిలో ఇమిడే 2018 క్యాలెండర్

అరచేతిలో ఇమిడిపోయే 2018సంవత్సర క్యాలెండర్‌ను బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు భాషోపాధ్యాయుడు అడ్డాడ శ్రీనివాస్‌రావు రూపొందించారు. గణిత పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థుల కోసం ఈ క్యాలండర్‌ను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్యాలండర్‌లో రోజులు, తేదీలను ఎలా చూడాలో వివరించారు. ఉదాహరణకు జనవరి 26 ఏ వారమో తెలుసుకోవాలంటే జనవరి నెల కోడ్ అయిన 1ని 26కు కలపాలి. కలుపగా వచ్చిన 27ను 7తో భాగించాలి. శేషం 6వస్తుంది. వారాలలో 6కు ఎదురుగా శుక్రవారం ఉంది. కావున జనవరి 26శుక్రవారం అవుతుంది. జనవరి 1వ తేదీన ఏ వారమో తెలుసుకోవాలంటే జనవరి కోడ్ 1కి 1కలపాలి. కలుపగా వచ్చిన 2ను వారాలలో చూస్తే సోమవారం వస్తుంది.

అయితే కొద్దిగా సాధన చేస్తే ఈ కాలమానం ద్వారా చూడకుండా ఏ నెలలో ఏ తేదీ ఏ వారం అవుతుందో చెప్పవచ్చని ఆయన చెప్పారు. దీనిని అందరూ ఉపయోగించుకోవాలన్నారు.

– జిన్నారం





సంగారెడ్డి చౌరస్తా :నూతన సంవత్సరం వేడుకులు జిల్లాలో అంబరాన్నంటాయి. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా వేడుకలు చేసుకున్నారు. 2017పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు వేడుకలతో స్వాగతం పలికారు. ఆదివారం డిసెంబర్ 31చివరి తేదీగా పెద్ద ఎత్తున విందులు చేసుకున్నారు. అటు ఆదివారం సెలవు దినం డిసెంబర్ 31వ తేదీకి కలిసిరావడంతో వ్యాపారుల పంట పండినట్లయింది. ప్రభుత్వ సెలవు కావడంతో ఉదయం నుంచే ప్రజలు సంబురాలు జరుపుకున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డితో పాటు జిల్లాలోని ప్రధాన పట్టణాలలో గల మద్యం దుకాణాలు మద్యం ప్రియులతో కిక్కిరిసిపోయాయి. ఇదే అదునుగా కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకున్నారు. లక్షలాది రూపాయలు వ్యాపారానికి వెచ్చించిన తాము ఈ రకంగానైనా వ్యాపారంలో మేలు జరిగిందని వ్యాపారులు సైతం సంతోషం వ్యక్తం చేశారు. అటు మాంసం దుకాణాలకు కూడా గిరాఖీ పెరిగింది. చికెన్, మటన్ ధరలకు రెక్కలొచ్చాయి. చేపల ధరలు కూడా పెరిగినప్పటికీ చేపలను కొనేందుకు మార్కెట్‌లో పోటీ పడ్డారు. ముఖ్యంగా దాభాలు, వైన్స్ దుకాణాలతో పాటు బార్‌లలో యువత సందడి కనిపించింది. పాత జ్ఞాపకాలను వదిలేస్తూ నూతన జీవితానికి ఆస్వాదించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలని ప్రజలు కోరుకున్నారు.

కేక్‌లకు భలే గిరాకీ..

నూతన సంతవ్సర వేడుకలను పురస్కరించుకుని కూల్ కేక్‌లకు గిరాకీ పెరిగింది. సంగారెడ్డిలోని పాత బస్టాండ్ నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు అడుగడుగునా కేక్ దుకాణాలు వెలిశాయి. రకాల రకాల వెరైటీలతో జనాలను ఆకర్షించే విధంగా కేక్‌లను తయారు చేశారు. మరికొందరు ఒక కేక్ కొంటే మరోక కేక్ ఉచితమని ఆఫర్ల మీద ఆఫర్లు ఇవ్వగా మరికొందరు వ్యాపారులు ఒక కేక్‌కు ఒక లీటర్ కూల్ డ్రింక్ ఉచితమనే ఆఫర్లతో ప్రజలను ఆకర్షించారు. ఇదిలా ఉండగా సాయంసమయంలో నూతన ఏడాది వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నారుల నుంచి పెద్ద వాళ్ల వరకు తారతమ్యం లేకుండా వేడుకులు చేసుకున్నారు. అర్థరాత్రి 12గంటలకు కేరింతలతో కేక్ కట్ చేసిన ప్రజలు నూతన సంవత్సరాన్ని బాణా సంచాలు పేలుస్తూ స్వాగతించారు. వేడుకల్లో పాల్గొన్న ప్రజలు తమ తోటి వారితో ఒకరికి ఒకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలైబలై తీసుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. తమ స్నేహితులు, బంధువులకు ఫోన్లు చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సందడితో జనావాసాలు..

అయితే పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ వినోదాలు చేసుకునేందుకు జిల్లాలోని ఆయా జనావాస ప్రాంతాలు సందడిగా మారాయి. ముఖ్యంగా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు, సంగారెడ్డి మండలంలోని మంజీరా ప్రాజెక్టు వద్ద ప్రజల సందడి భాగా కనిపించింది. పల్లెల్లో వాగులు, వంకలు ప్రజల విందులతో కనివిందు చేశాయి. సంగారెడ్డిలోని వైన్స్ దుకాణాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాలలో మందు ప్రియులు విందు చేసుకున్నారు. ఒకరికి ఒకరు చీర్స్ అంటూ పాత ఏడాది అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు.

పోలీసుల పటిష్ట బందోబస్తు..


ఇదిలా ఉండగా డిసెంబర్ 31వ రోజు అయిన ఆదివారం పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టింది. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు జిల్లాలోని ఆయా కూడళ్లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. అయితే పాత ఏడాది ముగింపు వేడుకల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు సమయంలో సడలింపు ఇచ్చింది. సాదారణ రోజుల్లో రాత్రి 10.30గంటల వరకే మద్యం దుకాణాలు తెరిచి ఉంచేందుకు అనుమతి ఉండేది. అయితే నూతన ఏడాది వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలకు అనుమతి ఇవ్వడంతో మందుబాబుల సంతోషానికి కేరింతలు తోడయ్యాయి.







కొత్త ఏడాదికి కొత్త పుంతలు
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : కొత్త ఏడాది అభివృద్ధి కొత్త పుంత లు తొక్కిస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులకు, మహిళా సంఘాలకు, కార్మిక సంఘాలకు, విద్యార్థి సంఘాలకు, సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లకు, నాయకులందరికీ నూతన ఏడాది ప్రత్యేక శుభాకాంక్షలు. కొత్త ఏడాదిలో అన్ని శుభాలే జరుగాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటా. ప్రజలకు అందుబాటులో ఉండి వారి దీవెనలను పొందుతా అన్నారు. ప్రజలకు మేలు జరిగే, ప్రజలకు ఉపయోగపడే పనులకు తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు. యువతకు నాణ్యమైన విద్యను అందజేయడానికి కృషి చేస్తానన్నారు. క్రీడల్లోను వారు నైపుణ్యం ప్రదర్శించేలా మౌలిక వసతులతో పాటు ప్రోత్సాహం ఇస్తామన్నారు. ప్రజలకు మరిన్ని ఆశాలున్నాయని వాటన్నింటిని పరిష్కరించేందుకు అలుపెరగకుండా పనిచేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికి దక్కేలా చూస్తామన్నారు. ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామంగా మార్చేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆశయాలను అమలు చేసి పటాన్‌చెరు నియోజకవర్గం అభివృద్ధికి మారుపేరులా మారుస్తానన్నారు. ప్రజలు ఏ అభివృద్ధి పని కావాలన్నా అడిగి చేయించుకోవచ్చున్నారు. పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు.

సంబురంగా నూతన సంవత్సర వేడుకలు

సదాశివపేట : పాత సంవత్సరం 2017కు వీడ్కోలు పలికి కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ సంబురాలు చేసుకున్నారు. సదాశిపేట పట్టణం, మండలంలో ప్రజలు ఉదయం నుంచే నూతన సంవత్సర వేడుకలకు కావలసిన వస్తువులు కొనుగోలు చేయడంలో నిమగ్నమయ్యారు. గత సంవత్సరం గడిపిన జ్ఞాపకాలను నేమరు వేసుకుంటూ నూతన సంవత్సరం కోసం ఎదురుచూస్తూ సందడి చేశారు. సంబురాలలో భాగంగా మిఠాయి దుకాణాలు, బేకరీలు ప్రజలతో కిటకిటలాడాయి. ఈ నూతన సంవత్సరంలో అన్ని మంచి జరుగాలని ప్రజలు కోరుకుంటూ సంబురాలు చేసుకున్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కొనుగోలు చేస్తున్న దృశ్యం

పాత సంవత్సరానికి వీడ్కోలు

మునిపల్లి /గుమ్మడిదల : నూతన సంవత్సర వేడుకల సందడి మొదలైంది. 2017సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సిద్ధమయ్యారు.

బేకరీలలో కేకులు సిద్ధం.....

2017 సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఆదివారం అర్ధరాత్రి 12గంటలకు కేక్‌లను కట్‌చేసి వేడుకలను చేసుకున్నారు. దీంతో బేకరీ నిర్వహకులు కేకుల తయారీ కోసం భారీగా ఆర్డర్లు వచ్చాయని బేకరీ నిర్వహకులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని మునిపల్లి ఎస్ఐ కోటేశ్వర్‌రావు మండల వాసులకు సూచించారు.



మునిపల్లి : బుధేరా బేకరీలో అమ్మేందుకు సిద్ధంగా ఉన్న కేక్‌లు

పబ్ రిసార్ట్‌ల వైపే యువత మొగ్గు..



అమీన్‌పూర్ : ప్రతిసారీ జరుపుకున్న విధంగానే ఈ సారి కూడా యువత న్యూ ఇయర్ వేడుకలను జరుపుకునేందుకు పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నారు. ఏయే ప్రాంతాల్లో ఏమేం ఈవెంట్లు జరుగుతున్నాయి, ఎవరు చీఫ్ గెస్ట్‌లుగా వస్తున్నారు అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు బార్లు, రెస్టారెంట్లు, హోటల్స్, పబ్‌లు అందిస్తున్న ప్రత్యేక ప్యాకేజీలను తెలుసుకున్నారు. యువత అభిరుచులకు తగినట్టుగానే బార్లు, రెస్టారెంట్లు కూడా ప్రత్యేకమైన డిష్‌లను, డ్రింక్స్‌ను సర్వ్ చేసేందుకు సిద్ధం చేయడంతో ఎవరికి నచ్చిన చోటుకి వారు వెల్లి ఎంజాయ్ చేశారు.

నగరానికి చేరువ ఉండడంతో...

అమీన్‌పూర్ ప్రాంతం హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలోనే ఉంది. దీంతో ఈ ప్రాంతానికి చెందిన వారు ఎక్కువగా సిటీలో న్యూ ఇయర్ ఈవెంట్లలో పాల్గొన్నారు. పబ్‌లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు అయితే బాగా ఎంజాయ్ చేయొచ్చని యువత భావిస్తుండడంతో వారు ఎక్కువగా వీటి వైపే మొగ్గు చూపారు.

మద్యం ధరలు పెరిగినా...

రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యే లిక్కర్ ధరలను పెంచింది. మీడియం, ప్రీమియం మద్యం రేట్లు పెరిగాయి. అయినప్పటికీ జనాలు పెరిగిన ధరల మాట పక్కన పెట్టి న్యూ ఇయర్ వేడుకలను ఎంజాయ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. సాధారణంగా న్యూ ఇయర్ వేడుకల్లో చాలామంది సేవించేది బీర్లు. వీటి ధరలు మాత్రం పెరగలేదు. దీంతో చాలా మందికి ఈ విషయం ఊరట నిచ్చింది. న్యూ ఇయర్ వేడుకలలో ఈ మద్యంతో ఎంజాయ్ చేశారు.

సొంతంగానే వేడుకలు...

హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల న్యూ ఇయర్ ఈవెంట్లు జరుగుతున్నప్పటికీ కొందరు మాత్రం తమ తమ ఇండ్ల వద్దనో, లేదంటే ఫ్రెండ్స్ వద్దో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకున్నారు. వేడుకల పేరు చెప్పి చలిలో బయట తిరగడం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి రిస్కులు ఉంటాయని భావించిన యూత్ ఇండ్ల వద్దే నూతన సంవత్సర పార్టీలను చేసుకున్నారు.

సెఫ్టీ ముఖ్యం



న్యూ ఇయర్ వేడుకలు అనగానే చాలా మంది మద్యం పీకల దాకా సేవిస్తారు. అలా చేయడం మంచిది కాదు. లిమిట్‌లో తాగితే మంచిది. లేదంటే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇరుక్కోవాల్సి వస్తుంది. అంతే కాకుండా మద్యం బాగా సేవిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవచ్చు. కనుక ఎవరైనా న్యూ ఇయర్ వేడుకలను సేఫ్‌గా జరుపుకోవాలి.

– రాంరెడ్డి, సీఐ

ఆన్‌లైన్‌లో శుభాకాంక్షలు...

అందోల్, (నమస్తే తెలంగాణ) : కొత్త సంవత్సరం రానే వచ్చింది... గత ఏడాది జరిగిన చేదు అనుభవాలను వదిలేసి... కోటి ఆశాలతో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టే సమయం వచ్చేసింది. అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను యువతి యువకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జోగిపేటలోని వివిధ దుకాణాల సముదాయాలు, వ్యాపార కేంద్రాలు, ప్రజల తాకిడికి సందడిగా మారాయి. ముఖ్యంగా బేకరీలు, వైన్స్ దుకాణాలు, స్వీటు షాపులు, మాంసం దుకాణాలు ప్రజలతో కళకళాడాయి. ఆకర్షణీయమైన డిజైన్‌లతో కేక్‌లను తయారు చేశారు. కేక్‌లను విక్రయించేందుకు బేకరీ దుకాణాల ముందు, పట్టణంలో అక్కడకక్కడ టెంట్‌ను ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయించారు. జనవరి 1వ తేదీన ప్రభుత్వం అధికారికంగా సెలవును ప్రకటించడంతో అదివారం సెలవు రోజు కావడంతో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో న్యూ ఇయర్ వేడుకలను శనివారమే జరిపించారు. కొత్త సంవత్సరం రోజున ఇంటి ముందు ముగ్గులు వేసి, వాటిలో ఆకట్టుకునే విధంగా రంగులతో ముగ్గులను అలంకరించేందుకు అవసరమైన రంగులను కొనేందుకు మహిళలు ఆసక్తిని చూపించారు. వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా డీజే సౌండ్‌లను అద్దెకు తీసుకున్నారు. నూతన సంవత్సర వేడుకలను ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చేసుకోవాలని జోగిపేట ఎస్ఐ పరమేశ్వర్ ముందస్తుగానే సూచించారు. న్యూ ఇయర్ వేడుకల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ పరమేశ్వర్ నేతృత్యం లో పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కాలనీలు, గ్రామాల వారీగా విధులను నిర్వర్తించేందుకు సిబ్బందిని కేటాయించారు.



కేక్‌లను విక్రయిస్తున్న దృశ్యం

ఆన్‌లైన్‌లో శుభాకాంక్షలు

కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలను తెలియజేసేందుకు ఆన్‌లైన్ పైనే మక్కువ చూపారు. ఫోన్‌లకు సంబంధించిన సిగ్నల్స్‌కు ఉంటాయో లేదోనన్న ఉద్దేశంతో ఆన్‌లైన్‌లో ఎస్ఎంఎస్, మెయిల్, వ్యాట్సాఫ్‌ల ద్వారా ముందుగానే శుభాకాంక్షలను తెలుపున్నారు.

మార్కెట్లోకి క్యాలెండర్లు, డైరీలు

2018కొత్త సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను వ్యాపారులు విక్రయానికి సిద్ధంగా ఉంచారు. క్యాలెండర్లలో కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగం, తిథి, వార నక్షత్రాలు, శుభగడియాలు, పండుగల వివరాలు, ప్రభుత్వ సెలవు రోజులు, నెల వారీగా రాశి ఫలాలు వంటి వివరాలను పొందుపరిచిన క్యాలెండర్లు మార్కెట్లో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటితో పాటు ప్యాకేట్, టేబుల్ క్యాలెండర్లు సైతం మార్కెట్‌లో అందుబాటులో అమ్మకానికి ఉంచారు. మధుర స్మృతులను పొందుపరిచే డైరీలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు ఈ డైరీలు ఎంతగానో ఉపయోగపడతాయి. న్యూఇయర్‌కు సంబంధించిన డైరీలు మార్కెట్లో అందుబాటులోకి వచ్చేసాయి.

గ్రామాల్లో జోరుగా మద్యం అమ్మకాలు

కొత్త సంవత్సర వేడుకల్లో అత్యంత ప్రధాన భూమికను పోషించేది మద్యం మాత్రమే. మద్యం లేకపోతే న్యూఇయర్ వేడుక సందడిగా ఉండదన్న భావన ఉందంటే మద్యం ప్రభావం ఏపాటిదో అర్థమవుతుంది. అత్యంత ప్రాముఖ్యన మద్యాన్ని గ్రామాల్లోని కొందరు వ్యాపారులు ఎక్కువ మొత్తంలో ముందస్తుగానే తెప్పించి విక్రయించేందుకు సిద్ధం చేసుకున్నారు. జోగిపేట, వట్‌పల్లి, రాయికోడ్, పుల్కల్, మునిపల్లి, హత్నూర మండలాల పరిధిలో ఉన్న వైన్స్ దుకాణాల నుంచి మధ్యాన్ని గ్రామాల్లో ఉన్న వ్యాపారులు ముందస్తుగానే పెద్ద ఎత్తున తెప్పించుకుని నిల్వ చేసి ఉంచారు.



కొత్త ఏడాదికి స్వాగతం..



ముత్తంగి డివైన్ చర్చి

పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. 2017సంవత్సరం చివరి రోజు కావడంతో ఆదివారం బేకరీలు కిటకిటలాడాయి. కొత్త ఏడాదికి కేక్ కట్‌చేసి స్వాగతం పలికేందుకు ఘనమైన ఏర్పాట్లు చేసుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు ఎవరికిష్టమైన తీరున వారు ఏర్పాట్లు చేసుకున్నారు. మధ్యాహ్నం నుంచే యువకులు కొత్త ఏడాది కోసం సందడి ప్రారంభించారు. రిసార్టుల్లో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకున్నారు. డీజేలకు పర్మిషన్లు లేకపోవడంతో యువత ఓ మేరా నిరుత్సాహంగా ఉన్నా ఎవరి స్థాయిలో వారు ఎంజాయ్ చేశారు.

ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు..

పటాన్‌చెరు మండలం ముత్తంగి డివైన్ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు చర్చ్ కమిటీ ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది డివైన్ చర్చ్‌లో న్యూ ఇయర్ సందర్భంగా ఘనమైన ఏర్పాట్లు చేస్తారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చర్చ్ ఫాదర్లు భక్తులను ఆశీర్వదిస్తారు. నగరం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి కూడా భక్తులు చర్చికి వస్తారు. పలు దేవాలయాల్లోను కొత్త ఏడాది సందర్భంగా పూజలు జరిపేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. కొత్త ఏడాది తొలిరోజు అన్ని శుభాలే జరగాలని కోరుకుంటూ భక్తులు పూజలు నిర్వహిస్తారు. ముఖ్యమైన ఆలయాల్లో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరం అందరికీ కలిసిరావాలి..



నూతన సంవత్సరం అన్నివర్గాల ప్రజలకు కలిసిరావాలి. ప్రజలందరూ సుఃఖసంతోషాలతో జీవించాలి. రైతులకు సకాలంలో పంటలు చేతికి వచ్చి ఆర్థిక పరిపుష్టి సాధించాలి. రైతులకు, వ్యాపారులకు, కులవృత్తుల వారికి ఈ సంవత్సరం లాభాదాయకంగా ఉండాలి. నూతన సంవత్సర వేళ ప్రజలు వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి

కొత్త సంవత్సరానికి అక్షరమాలతో స్వాగతం

నూతన సంవత్సరానికి విద్యార్థులు అక్షరమాలతో స్వాగతం పలికారు. మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 2018అక్షర రూపాన్ని విద్యార్థులు నిర్మించి కొత్త సంవత్సరానికి విన్నూత్న స్వాగతం పలికారు.

– జిన్నారం





అరచేతిలో ఇమిడే 2018 క్యాలెండర్

అరచేతిలో ఇమిడిపోయే 2018సంవత్సర క్యాలండర్‌ను బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు భాషోపాధ్యాయుడు అడ్డాడ శ్రీనివాస్‌రావు రూపొందించారు. గణిత పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థుల కోసం ఈ క్యాలండర్‌ను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్యాలండర్‌లో రోజులు, తేదీలను ఎలా చూడాలో వివరించారు. ఉదాహరణకు జనవరి 26 ఏ వారమో తెలుసుకోవాలంటే జనవరి నెల కోడ్ అయిన 1ని 26కు కలపాలి. కలుపగా వచ్చిన 27ను 7తో భాగించాలి. శేషం 6వస్తుంది. వారాలలో 6కు ఎదురుగా శుక్రవారం ఉంది. కావున జనవరి 26శుక్రవారం అవుతుంది. జనవరి 1వ తేదీన ఏ వారమో తెలుసుకోవాలంటే జనవరి కోడ్ 1కి 1కలపాలి. కలుపగా వచ్చిన 2ను వారాలలో చూస్తే సోమవారం వస్తుంది.

అయితే కొద్దిగా సాధన చేస్తే ఈ కాలమానం ద్వారా చూడకుండా ఏ నెలలో ఏ తేదీ ఏ వారం అవుతుందో చెప్పవచ్చని ఆయన చెప్పారు. దీనిని అందరూ ఉపయోగించుకోవాలన్నారు.

– జిన్నారం





సంగారెడ్డి చౌరస్తా :నూతన సంవత్సరం వేడుకులు జిల్లాలో అంబరాన్నంటాయి. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా వేడుకలు చేసుకున్నారు. 2017పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు వేడుకలతో స్వాగతం పలికారు. ఆదివారం డిసెంబర్ 31చివరి తేదీగా పెద్ద ఎత్తున విందులు చేసుకున్నారు. అటు ఆదివారం సెలవు దినం డిసెంబర్ 31వ తేదీకి కలిసిరావడంతో వ్యాపారుల పంట పండినట్లయింది. ప్రభుత్వ సెలవు కావడంతో ఉదయం నుంచే ప్రజలు సంబురాలు జరుపుకున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డితో పాటు జిల్లాలోని ప్రధాన పట్టణాలలో గల మద్యం దుకాణాలు మద్యం ప్రియులతో కిక్కిరిసిపోయాయి. ఇదే అదునుగా కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకున్నారు. లక్షలాది రూపాయలు వ్యాపారానికి వెచ్చించిన తాము ఈ రకంగానైనా వ్యాపారంలో మేలు జరిగిందని వ్యాపారులు సైతం సంతోషం వ్యక్తం చేశారు. అటు మాంసం దుకాణాలకు కూడా గిరాఖీ పెరిగింది. చికెన్, మటన్ ధరలకు రెక్కలొచ్చాయి. చేపల ధరలు కూడా పెరిగినప్పటికీ చేపలను కొనేందుకు మార్కెట్‌లో పోటీ పడ్డారు. ముఖ్యంగా దాభాలు, వైన్స్ దుకాణాలతో పాటు బార్‌లలో యువత సందడి కనిపించింది. పాత జ్ఞాపకాలను వదిలేస్తూ నూతన జీవితానికి ఆస్వాదించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలని ప్రజలు కోరుకున్నారు.

కేక్‌లకు భలే గిరాకీ..

నూతన సంతవ్సర వేడుకలను పురస్కరించుకుని కూల్ కేక్‌లకు గిరాకీ పెరిగింది. సంగారెడ్డిలోని పాత బస్టాండ్ నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు అడుగడుగునా కేక్ దుకాణాలు వెలిశాయి. రకాల రకాల వెరైటీలతో జనాలను ఆకర్షించే విధంగా కేక్‌లను తయారు చేశారు. మరికొందరు ఒక కేక్ కొంటే మరోక కేక్ ఉచితమని ఆఫర్ల మీద ఆఫర్లు ఇవ్వగా మరికొందరు వ్యాపారులు ఒక కేక్‌కు ఒక లీటర్ కూల్ డ్రింక్ ఉచితమనే ఆఫర్లతో ప్రజలను ఆకర్షించారు. ఇదిలా ఉండగా సాయంసమయంలో నూతన ఏడాది వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నారుల నుంచి పెద్ద వాళ్ల వరకు తారతమ్యం లేకుండా వేడుకలు చేసుకున్నారు. అర్ధరాత్రి 12గంటలకు కేరింతలతో కేక్ కట్ చేసిన ప్రజలు నూతన సంవత్సరాన్ని బాణా సంచాలు పేలుస్తూ స్వాగతించారు. వేడుకల్లో పాల్గొన్న ప్రజలు తమ తోటి వారితో ఒకరికి ఒకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలైబలై తీసుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. తమ స్నేహితులు, బంధువులకు ఫోన్లు చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సందడితో జనావాసాలు..

అయితే పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ వినోదాలు చేసుకునేందుకు జిల్లాలోని ఆయా జనావాస ప్రాంతాలు సందడిగా మారాయి. ముఖ్యంగా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు, సంగారెడ్డి మండలంలోని మంజీరా ప్రాజెక్టు వద్ద ప్రజల సందడి భాగా కనిపించింది. పల్లెల్లో వాగులు, వంకలు ప్రజల విందులతో కనివిందు చేశాయి. సంగారెడ్డిలోని వైన్స్ దుకాణాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాలలో మందు ప్రియులు విందు చేసుకున్నారు. ఒకరికి ఒకరు చీర్స్ అంటూ పాత ఏడాది అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు.

పోలీసుల పటిష్ట బందోబస్తు..

ఇదిలా ఉండగా డిసెంబర్ 31వ రోజు అయిన ఆదివారం పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టింది. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు జిల్లాలోని ఆయా కూడళ్లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. అయితే పాత ఏడాది ముగింపు వేడుకల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు సమయంలో సడలింపు ఇచ్చింది. సాదారణ రోజుల్లో రాత్రి 10.30గంటల వరకే మద్యం దుకాణాలు తెరిచి ఉంచేందుకు అనుమతి ఉండేది. అయితే నూతన ఏడాది వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలకు అనుమతి ఇవ్వడంతో మందుబాబుల సంతోషానికి కేరింతలు తోడయ్యాయి.







పబ్ రిసార్ట్‌ల వైపే యువత మొగ్గు..



అమీన్‌పూర్ : ప్రతిసారీ జరుపుకున్న విధంగానే ఈ సారి కూడా యువత న్యూ ఇయర్ వేడుకలను జరుపుకునేందుకు పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నారు. ఏయే ప్రాంతాల్లో ఏమేం ఈవెంట్లు జరుగుతున్నాయి, ఎవరు చీఫ్ గెస్ట్‌లుగా వస్తున్నారు అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు బార్లు, రెస్టారెంట్లు, హోటల్స్, పబ్‌లు అందిస్తున్న ప్రత్యేక ప్యాకేజీలను తెలుసుకున్నారు. యువత అభిరుచులకు తగినట్టుగానే బార్లు, రెస్టారెంట్లు కూడా ప్రత్యేకమైన డిష్‌లను, డ్రింక్స్‌ను సర్వ్ చేసేందుకు సిద్ధం చేయడంతో ఎవరికి నచ్చిన చోటుకి వారు వెళ్లి ఎంజాయ్ చేశారు.

నగరానికి చేరువ ఉండడంతో...

అమీన్‌పూర్ ప్రాంతం హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలోనే ఉంది. దీంతో ఈ ప్రాంతానికి చెందిన వారు ఎక్కువగా సిటీలో న్యూ ఇయర్ ఈవెంట్లలో పాల్గొన్నారు. పబ్‌లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు అయితే బాగా ఎంజాయ్ చేయొచ్చని యువత భావిస్తుండడంతో వారు ఎక్కువగా వీటి వైపే మొగ్గు చూపారు.

మద్యం ధరలు పెరిగినా...

రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యే లిక్కర్ ధరలను పెంచింది. మీడియం, ప్రీమియం మద్యం రేట్లు పెరిగాయి. అయినప్పటికీ జనాలు పెరిగిన ధరల మాట పక్కన పెట్టి న్యూ ఇయర్ వేడుకలను ఎంజాయ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. సాధారణంగా న్యూ ఇయర్ వేడుకల్లో చాలామంది సేవించేది బీర్లు. వీటి ధరలు మాత్రం పెరగలేదు. దీంతో చాలా మందికి ఈ విషయం ఊరటనిచ్చింది. న్యూ ఇయర్ వేడుకలలో ఈ మద్యంతో ఎంజాయ్ చేశారు.

సొంతంగానే వేడుకలు...

హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల న్యూ ఇయర్ ఈవెంట్లు జరుగుతున్నప్పటికీ కొందరు మాత్రం తమ తమ ఇండ్ల వద్దనో, లేదంటే ఫ్రెండ్స్ వద్దో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకున్నారు. వేడుకల పేరు చెప్పి చలిలో బయట తిరగడం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి రిస్క్‌లు ఉంటాయని భావించిన యూత్ ఇండ్ల వద్దే నూతన సంవత్సర పార్టీలను చేసుకున్నారు.

సేఫ్టీ ముఖ్యం



న్యూ ఇయర్ వేడుకలు అనగానే చాలా మంది మద్యం పీకల దాకా సేవిస్తారు. అలా చేయడం మంచిది కాదు. లిమిట్‌లో తాగితే మంచిది. లేదంటే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇరుక్కోవాల్సి వస్తుంది. అంతే కాకుండా మద్యం బాగా సేవిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవచ్చు. కనుక ఎవరైనా న్యూ ఇయర్ వేడుకలను సేఫ్‌గా జరుపుకోవాలి.

– రాంరెడ్డి, సీఐ

ఆన్‌లైన్‌లో శుభాకాంక్షలు...


అందోల్, (నమస్తే తెలంగాణ) : కొత్త సంవత్సరం రానే వచ్చింది... గత ఏడాది జరిగిన చేదు అనుభవాలను వదిలేసి... కోటి అశాలతో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టే సమయం వచ్చేసింది. అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను యువతి యువకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జోగిపేటలోని వివిధ దుకాణాల సముదాయాలు, వ్యాపార కేంద్రాలు, ప్రజల తాకిడికి సందడిగా మారాయి. ముఖ్యంగా బేకరీలు, వైన్స్ దుకాణాలు, స్వీటు షాపులు, మాంసం దుకాణాలు ప్రజలతో కళకళాడాయి. ఆకర్శణీయమైన డిజైన్‌లతో కేక్‌లను తయారు చేశారు. కేక్‌లను విక్రయించేందుకు బేకరీ దుకాణాల ముందు, పట్టణంలో అక్కడకక్కడ టెంట్‌ను ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయించారు. జనవరి 1వ తేదీన ప్రభుత్వం అధికారికంగా సెలవును ప్రకటించడంతో అదివారం సెలవు రోజు కావడంతో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో న్యూ ఇయర్ వేడుకలను శనివారమే జరిపించారు. కొత్త సంవత్సరం రోజున ఇంటి ముందు ముగ్గులు వేసి, వాటిలో ఆకట్టుకునే విధంగా రంగులతో ముగ్గులను అలంకరించేందుకు అవసరమైన రంగులను కొనేందుకు మహిళలు ఆసక్తిని చూపించారు. వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా డీజే సౌండ్‌లను అద్దెకు తీసుకున్నారు. నూతన సంవత్సర వేడుకలను ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చేసుకోవాలని జోగిపేట ఎస్ఐ పరమేశ్వర్ ముందస్తుగానే సూచించారు. న్యూ ఇయర్ వేడుకల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ పరమేశ్వర్ నేతృత్యం లో పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కాలనీలు, గ్రామాల వారీగా విధులను నిర్వర్తించేందుకు సిబ్బందిని కేటాయించారు.



కేక్‌లను విక్రయిస్తున్న దృశ్యం

ఆన్‌లైన్‌లో శుభాకాంక్షలు

కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలను తెలియజేసేందుకు ఆన్‌లైన్ పైనే మక్కువ చూపారు. ఫోన్‌లకు సంబంధించిన సిగ్నల్స్‌కు ఉంటాయో లేదోనన్న ఉద్దేశంతో ఆన్‌లైన్‌లో ఎస్ఎంఎస్, మెయిల్, వ్యాట్సాఫ్‌ల ద్వారా ముందుగానే శుభాకాంక్షలను తెలుపున్నారు.



మార్కెట్లోకి క్యాలెండర్లు, డైరీలు

2018కొత్త సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను వ్యాపారులు విక్రయానికి సిద్ధంగా ఉంచారు. క్యాలెండర్లలో కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగం, తిథి, వార నక్షత్రాలు, శుభగడియాలు, పండుగల వివరాలు, ప్రభుత్వ సెలవు రోజులు, నెల వారీగా రాశి ఫలాలు వంటి వివరాలను పొందుపరిచిన క్యాలెండర్లు మార్కెట్లో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటితో పాటు ప్యాకెట్, టేబుల్ క్యాలెండర్లు సైతం మార్కెట్‌లో అందుబాటులో అమ్మకానికి ఉంచారు. మధుర స్మృతులను పొందుపరిచే డైరీలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు ఈ డైరీలు ఎంతగానో ఉపయోగపడతాయి. న్యూఇయర్‌కు సంబంధించిన డైరీలు మార్కెట్లో అందుబాటులోకి వచ్చేసాయి.

గ్రామాల్లో జోరుగా మద్యం అమ్మకాలు

కొత్త సంవత్సర వేడుకల్లో అత్యంత ప్రధాన భూమికను పోషించేది మద్యం మాత్రమే. మద్యం లేకపోతే న్యూఇయర్ వేడుక సందడిగా ఉండదన్న భావన ఉందంటే మద్యం ప్రభావం ఏపాటిదో అర్థమవుతుంది. అత్యంత ప్రాముఖ్యన మద్యాన్ని గ్రామాల్లోని కొందరు వ్యాపారులు ఎక్కువ మొత్తంలో ముందస్తుగానే తెప్పించి విక్రయించేందుకు సిద్ధం చేసుకున్నారు. జోగిపేట, వట్‌పల్లి, రాయికోడ్, పుల్కల్, మునిపల్లి, హత్నూర మండలాల పరిధిలో ఉన్న వైన్స్ దుకాణాల నుంచి మద్యాన్ని గ్రామాల్లో ఉన్న వ్యాపారులు ముందస్తుగానే పెద్ద ఎత్తున తెప్పించుకుని నిల్వ చేసి ఉంచారు.

కొత్త ఏడాదికి స్వాగతం..



ముత్తంగి డివైచ్ చర్చి

పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. 2017సంవత్సరం చివరి రోజు కావడంతో ఆదివారం బేకరీలు కిటకిటలాడాయి. కొత్త ఏడాదికి కేక్ కట్‌చేసి స్వాగతం పలికేందుకు ఘనమైన ఏర్పాట్లు చేసుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు ఎవరికిష్టమైన తీరున వారు ఏర్పాట్లు చేసుకున్నారు. మధ్యాహ్నం నుంచే యువకులు కొత్త ఏడాది కోసం సందడి ప్రారంభించారు. రిసార్టుల్లో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకున్నారు. డీజేలకు పర్మిషన్లు లేకపోవడంతో యువత ఓ మేరా నిరుత్సాహంగా ఉన్నా ఎవరి స్థాయిలో వారు ఎంజాయ్ చేశారు.

ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు..

పటాన్‌చెరు మండలం ముత్తంగి డివైన్ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు చర్చ్ కమిటీ ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది డివైన్ చర్చ్‌లో న్యూ ఇయర్ సందర్భంగా ఘనమైన ఏర్పాట్లు చేస్తారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చర్చ్ ఫాదర్లు భక్తులను ఆశీర్వదిస్తారు. నగరం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి కూడా భక్తులు చర్చికి వస్తారు. పలు దేవాలయాల్లోను కొత్త ఏడాది సందర్భంగా పూజలు జరిపేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. కొత్త ఏడాది తొలిరోజు అన్ని శుభాలే జరగాలని కోరుకుంటూ భక్తులు పూజలు నిర్వహిస్తారు. ముఖ్యమైన ఆలయాల్లో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త ఏడాదికి కొత్త పుంతలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : కొత్త ఏడాది అభివృద్ధి కొత్త పుంత లు తొక్కిస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులకు, మహిళా సంఘాలకు, కార్మిక సంఘాలకు, విద్యార్థి సంఘాలకు, సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లకు, నాయకులందరికీ నూతన ఏడాది ప్రత్యేక శుభాకాంక్షలు. కొత్త ఏడాదిలో అన్ని శుభాలే జరుగాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటా. ప్రజలకు అందుబాటులో ఉండి వారి దీవెనలను పొందుతా అన్నారు. ప్రజలకు మేలు జరిగే, ప్రజలకు ఉపయోగపడే పనులకు తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు. యువతకు నాణ్యమైన విద్యను అందజేయడానికి కృషి చేస్తానన్నారు. క్రీడల్లోను వారు నైపుణ్యం ప్రదర్శించేలా మౌలిక వసతులతో పాటు ప్రోత్సాహం ఇస్తామన్నారు. ప్రజలకు మరిన్ని ఆశాలున్నాయని వాటన్నింటిని పరిష్కరించేందుకు అలుపెరగకుండా పనిచేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికి దక్కేలా చూస్తామన్నారు. ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామంగా మార్చేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆశయాలను అమలు చేసి పటాన్‌చెరు నియోజకవర్గం అభివృద్ధికి మారుపేరులా మారుస్తానన్నారు. ప్రజలు ఏ అభివృద్ధి పని కావాలన్నా అడిగి చేయించుకోవచ్చన్నారు. పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు.

సంబురంగా నూతన సంవత్సర వేడుకలు

సదాశివపేట : పాత సంవత్సరం 2017కు వీడ్కోలు పలికి కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ సంబురాలు చేసుకున్నారు. సదాశిపేట పట్టణం, మండలంలో ప్రజలు ఉదయం నుంచే నూతన సంవత్సర వేడుకలకు కావలసిన వస్తువులు కొనుగోలు చేయడంలో నిమగ్నమయ్యారు. గత సంవత్సరం గడిపిన జ్ఞాపకాలను నేమరు వేసుకుంటూ నూతన సంవత్సరం కోసం ఎదురు చూస్తూ సందడి చేశారు. సంబురాలలో భాగంగా మిఠాయి దుకాణాలు, బేకరీలు ప్రజలతో కిటకిటలాడాయి. ఈ నూతన సంవత్సరంలో అన్ని మంచి జరుగాలని ప్రజలు కోరుకుంటూ సంబురాలు చేసుకున్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కొనుగోలు చేస్తున్న దృశ్యం

పాత సంవత్సరానికి వీడ్కోలు

మునిపల్లి /గుమ్మడిదల : నూతన సంవత్సర వేడుకల సందడి మొదలైంది. 2017సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సిద్ధమయ్యారు.

బేకరీలలో కేకులు సిద్ధం.....

2017 సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఆదివారం అర్ధరాత్రి 12గంటలకు కేక్‌లను కట్‌చేసి వేడుకలను చేసుకున్నారు. దీంతో బేకరీ నిర్వహకులు కేకుల తయారీ కోసం భారీగా ఆర్డర్లు వచ్చాయని బేకరీ నిర్వహకులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని మునిపల్లి ఎస్ఐ కోటేశ్వర్‌రావు మండలవాసులకు సూచించారు.



మునిపల్లి : బుధేరా బేకరీలో అమ్మేందుకు సిద్ధంగా ఉన్న కేక్‌లు

సీఎం కేసీఆర్ పాలనకు..
రాష్ట్రాభివృద్ధే నిదర్శనం

- ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి
- ఈదులనాగులపల్లిలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం..


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

రామచంద్రాపురం : తెలంగాణ ఉద్యమం సమయంలో సీఎం కేసీఆర్ తెలంగాణ వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పిన మాట ప్రస్తుతం నిజమయ్యిందని, అందుకు రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధే నిదర్శనమని ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఈదులనాగులపల్లి గ్రామంలో రూ. 1.11కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పేద ప్రజల కళ్లల్లో సం తోషం చూసేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. ఇంటింటికీ నల్లా నీళ్లు అందించేందుకు మిషన్‌భగీరథ పథకాన్ని మొదలుపెట్టారని, సంవత్సర కాలంలో ప్రతి ఇంటికి తాగునీళ్లు వస్తాయన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో పేదింటి యువతి వివాహానికి ప్రభుత్వం రూ.75,116లను అందజేస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు ప్రతి ఏడు రెండు పంటలకు గాను రూ.4వేలు చొప్పున రూ.8వేలు ప్రభుత్వం అందించబోతుందన్నారు. రాష్ట్రంలో కులవృత్తులకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. నాగులపల్లిలో గొల్ల కురుమలకు 700 గొర్రెలు, పొటేళ్లను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. పేదల అభ్యున్నతి కి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన ఆరు నెలల్లోనే సీఎం కేసీఆర్ కరెంటు సమస్యలను పరిష్కరించి నిరంతర కరెంట్‌ను సరఫర చేయిస్తున్నారని తెలిపారు. చెరువులు, కుంటలకు మరమతులను చేయిస్తూ ప్రభుత్వం పూ ర్వవైభవం తీసుకువస్తుందని, దీంతో భూగర్భ జలాలు మె రుగుపడ్డాయని చెప్పారు. రాష్ట్రంలో అన్నివర్గాల పండుగలకు గౌరవం కల్పిస్తూ అధికారికంగా నిర్వహించడంతో పా టు పండుగ బట్టలను కూడా ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. తెల్లాపూర్ నుంచి పాఠి చౌరస్తా వరకు రూ.12కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్డును 24ఫీట్లు మేర పునరుద్ధరించామన్నారు. నాగులపల్లిలో 2600 ఇండ్లు నిర్మిస్తున్నామని గ్రా మంలోని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయిస్తామని తెలిపారు. రూ.270కోట్లతో తెల్లాపూర్ నుంచి నాగులపల్లి మీ దుగా కొండకల్ వరకు రేడియల్ రోడ్డు రాబోతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 25 గ్రామపంచాయతీ భవనాలను నిర్మించామన్నారు. ప్రతి గ్రామంలో కురుమ, కుమ్మరి, ముదిరాజ్ తదితర కులాలకు సంబంధించిన భవనాలతో పాటు మహిళ భవనాలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జడ్పీటీసీ రాములుగౌడ్ గ్రామపంచాయతీ భవనంపైన మరో భవనాన్ని నిర్మించేందుకు రూ. 20 లక్షలు అవసరం ఉన్నదని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీను కోరడంతో వారు ఆ నిధులు ఇచ్చేందుకు అంగీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరియాదవ్, జడ్పీటీసీ రాములుగౌడ్, సర్పంచ్ ముక్కెర లక్ష్మమ్మ, వైస్‌ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ విఠల్, ఎంపీటీసీ బుచ్చయ్య, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, లింగం, రమేశ్, ప్రభు, అశోక్, చెన్నారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఎంపీడీవో సుధీర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కర్ర బొమ్మల తయారీలో మహిళలకు శిక్షణ

గుమ్మడిదల : మండల కేంద్రంలో హ్యాండీ క్రాఫ్ట్ గొల్కొండ సంస్థ ఆధ్వర్యంలో రెండు నెలల నుంచి డ్వాక్రా మహిళలకు సుశిక్షితుడితో శిక్షణనిస్తున్నారు. ఇందులో భాగంగా శిక్షణ పొందుతున్న 20 మంది డ్వాక్రా మహిళలు కర్రలతో రకరకాల బొమ్మలను తయారు చేస్తున్నారు. శిక్షణ ఇస్తున్న త్రిమూర్తులు మాట్లాడుతూ మరో రెండు నెలలో శిక్షణ కాలం పూర్తి అవుతుందన్నారు. ఇప్పటికే రంగులు ఎలా వేయాలి? ఎలా తయారీ చేయాలి? వంటి అంశాలు నేర్పించామని పేర్కొన్నారు. గొల్కొండ కళ సంస్థ ఆదేశాల మేరకు ఇప్పటికే స్వయం ఉపాధిపై అవగాహన కలిగించామని తెలిపారు. శిక్షణ పొందుతున్న మహిళలు కర్ర బొమ్మల తయారీని ఆసక్తిగా నేర్చుకుంటున్నామన్నారు. అందమైన కర్ర బొమ్మలను తయారీ చేస్తున్నామంటున్నారు.


శిక్షణ పొందుతున్న మహిళలు

సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమ న్యాయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


అమీన్‌పూర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్ : సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరగుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని బీరంగూడ మార్కండేయ పద్మశాలీ సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమీన్‌పూర్ పద్మశాలీలకు తనవంతుగా కావల్సిన సహాయసహకారాలు చేస్తానని వారికి ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల పాండురంగారెడ్డి, బీరంగూడ దేవాలయ పాలక వర్గ సభ్యులు కాలప్ప, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యూనుస్, మార్కండే య, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మ్యాకం మల్లే శ్, సంఘం నాయకులు రవీందర్‌చారీ తదితరు లు పాల్గొన్నారు.

కరాటేలో మరిన్ని విజయాలు సాధించాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం : కరాటేలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆర్సీపురం డివిజన్‌లో నిర్వహించిన 4వస్టేట్ ఆల్ స్టైల్స్ ఓపెన్ కుంగ్‌ఫూ.. కరాటే పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో క్రీడకారులు అండర్ 6 నుంచి 30 సంవత్సరాల విభాగాల్లో పోటీపడ్డారు. పోటీల్లో మంచి ప్రతిభను కనబర్చి విజయం సాధించిన విజేతలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మెడల్స్, సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ విద్యలో బాలికలు ఉండటం చాలా సంతోషంగా ఉన్నదని, వారికి ఆత్మరక్షణ విద్యలో శిక్షణ ఇప్పిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఆడపిల్లలను భారంగా భావించకుండా అన్నిరంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. క్రీడలతోని శరీరానికి ధృడత్వం ఏర్పడటంతో పాటు రోగనిరోధకశక్తి పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీలు యాదగిరియాదవ్, శ్రీశైలంయాదవ్, కార్పొరేటర్ అంజయ్యయాదవ్, నగేశ్‌యాదవ్, పరమేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


విజేతలతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ప్రారంభమైన గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు


గ్యార్వి షరీఫ్ కార్యక్రమంలో జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్

పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : ముస్లింలు జరుపుకునే గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. శనివారం రాత్రినుంచే గ్యార్వి నెల ప్రారంభం కావడంతో ముస్లింలు పేదలకు అన్నదానం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలోని దర్గా వద్ద శనివారం రాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. గ్యార్వి జెండాతో దర్గా నిర్వాహకులు ఫాతేహాలు అధ్వర్యంలో భక్తులు మేలతాళాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొని ప్రార్థనలు చేశారు.

పిల్లలకు బట్టలు పంపిణీ


పిల్లలకు బట్టలు అందజేస్తున్న సైన్యం వలంటీర్లు

జిన్నారం : బొల్లారంలో సైన్యం ఫౌండేషన్ అనాథ పిల్లల కోసం పాత బట్టలను సేకరించింది. ఆదివారం సైన్యం ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుపాల్‌రెడ్డి వలంటీర్లతో కలిసి గ్రామంలోని పలు కాలనీలలో తిరిగి ఇండ్లకు వెళ్లి అనాథ పిల్లల కోసం పాత బట్టలు సేకరించారు. ఒర్ఫాన్స్ అనాథశ్రమంలో ఉంటున్న పిల్లలకు సేకరించిన పాత బట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు పాల్గొన్నారు.

కొడకంచిలో..
నరసింహస్వామి ఆలయం వద్ద యజ్ఞం


యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

జిన్నారం : మండలంలోని కొడకంచి శృశాంతక లక్ష్మీనరసింహాస్వామి ఆలయం వద్ద ఆదివారం యజ్ఞం నిర్వహించారు. లోక కల్యాణార్థం, సర్వదోష నివారణ కోసం ఈ యాగం నిర్వహించారు. గొబ్బూరి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ప్రతినెల కొడకంచి గ్రామస్తులు యజ్ఞం నిర్వహిస్తున్నారు. యజ్ఞంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

కానుకుంట నుంచి ..
'శబరిగిరి'కి పయణమైన స్వాములు

గుమ్మడిదల : శబరిగిరి కొండకు అయ్యప్ప భక్తులు పయణమయ్యారు. ఆదివారం మండలంలోని కానుకుంటలో మండల దీక్షలను పూర్తి చేసుకున్న స్వాములు భక్తులు ఇరుముడులు కట్టుకుని శబరిగిరికి బయలుదేరారు. దీనికి ముందు గణపతి హోమాన్ని నిర్వహించారు.




టీబీకి.. చెక్

- వారానికి మూడు రోజుల పద్ధతికి స్వస్తి
- వ్యక్తి బరువును బట్టి మందులు
- అందుబాటులోకి వచ్చిన నూతన విధానం
- 2 కేటగిరీల వారీగా మందుల పంపిణీ
- జిల్లాలో 1,150మంది వ్యాధిగ్రస్తులు

నిశ్శబ్ద హంతకిగా చెప్పుకునే క్షయ వ్యాధి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. ఈ మేరకు గతంలో ఉన్న మూడు రోజుల మందుల పంపిణీ విధానానికి స్వస్తి చెప్పనున్నారు. ఇక నుంచి ప్రతి రోజూ మందులు సరఫరా చేయడంతో పాటు మందులు వేసుకునే పద్ధతిలోనూ మార్పు తెచ్చారు. చిన్నపిల్లల కోసం నీటిలో సులువుగా కరిగే మందులను రూపొందించారు. ఇప్పటికే ఆయా మందులు జిల్లాకు చేరుకున్నాయి. ఈ మందుల వాడకంతో ఇక నుంచి వ్యాధి తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయి.

– సంగారెడ్డి మున్సిపాలిటీ

రోగ నిరోధక శక్తి పూర్తిగా తగ్గిన వారు టీబీ బారిన పడతారు. వారికి ప్రభుత్వ దవాఖానల్లో మందులను సరఫరా చేసి వారి రోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పాత విధానంలో వారానికి మూడుసార్లు చికిత్సలు చేసి మందులను అందించేవారు. కానీ కోర్సులో భాగంగా వారంలో ఒక్కసారి తప్పినా తిరిగి మొదటి నుంచి కోర్సు ప్రారంభించాల్సి ఉంటుంది. తద్వారా రోగి పరిస్థితి మారే అవకాశం ఉంటుంది. కానీ ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టి రోగి ప్రతినిత్యం మందులు వాడే విధంగా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఈ నూతన విధానం అమలవుతున్నది. సంగారెడ్డి జిల్లాలో ఈ నూతన విధానం ఈ ఏడాది నవంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభించి సేవలందిస్తున్నది. టీబీ (క్షయ) వ్యాధి భారినపడిన వారికి ప్రభుత్వం నూతన విధానంలో మందులు పంపిణీ చేస్తున్నది. 2017 జనవరి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 1,150 మంది టీబీ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు అధికారిక లెక్కలున్నారు. గతంలో టీబీ పరీక్ష అనంతరం వ్యాధి నిర్ధారణ అయితే కోర్సు వారీగా మందులు వాడాల్సి ఉండేది. అంటే వారంలో మూడు సార్లు. సోమవారం, బుధవారం, శుక్రవారం రోజుల్లో వ్యక్తి బరువును బట్టి అండర్ జూపర్‌వైజర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మందులు అందించేవారు. టీబీ పరీక్షలకు ప్రతి నిత్యం సుమారు 20 మంది వచ్చి తెమడ పరీక్షలు చేయించుకుంటారు. పాత పద్ధతిలో ఇంటెన్సీవ్ ఫేస్ (ఐపీ)లో 30 కిలోల బరువుకు పైగా ఉన్న వ్యక్తికి వారానికి 3 సార్లు పరీక్షలు చేసి మాత్రలు అందించేవారు. క్యాటగిరీ–1లో ఐసోనైజెడ్ (హెచ్) 300 ఎంజీ 2 మాత్రలు, రిఫాంపిసిన్(ఆర్) 450 ఎంజీ 1 క్యాప్సుల్, పైరజైపమైడ్ (జడ్) 750 ఎంజీ 2 మాత్రలు, ఇతాంబుటాల్ (ఈ) 600 ఎంజీ 2 మాత్రలు మొత్తం 7 మాత్రలు అందించి 2 నెలలు తప్పనిసరిగా వాడాలని వ్యాధిగ్రస్తుడికి డాక్టర్లు సూచించేవారు. అదేవిధంగా కంటిన్యూయేషన్ ఫేస్(సీపీ)లో ఐసోనైజెడ్ (హెచ్) 300 ఎంజీ 2 మాత్రలు, రిఫాంపిసిన్(ఆర్) 450 ఎంజీ 1 క్యాప్సుల్‌తో పాటు పెరిడాక్సిన్ (ఎక్స్) 5 ఎంజీ 4 మాత్రలను అందించి 4 నెలల పాటు వాడాలని డాక్టర్లు సూచించేవారు. క్యాటగిరీ 2 ఐపీలో క్యాటగిరీ 1లో వాడిన మాత్రలతో పాటు స్ట్రెప్టోమైసిన్ 0.75 గ్రాములు ఇన్‌జక్షన్ 2 నెలలు వాడాల్సి ఉంటుంది. సీపీలో ఐసోనైజెడ్ (హెచ్) 300 ఎంజీ 2 మాత్రలు, రిఫాంపిసిన్(ఆర్)



పాత విధానంలోని టీబీ మాత్రలు

450 ఎంజీ 1 క్యాప్సుల్, ఇతాంబుటాల్ (ఈ) 600 ఎంజీ 2 మాత్రలు, పెరిడాక్సిన్ (ఎక్స్) 5 ఎంజీ 4 మాత్రలను అందిచి చికిత్స అందించేవారు. 60 కిలోల బరువు కన్న ఎక్కువగా ఉన్న వారు డోస్‌తో పాటు 150 ఎంజీల రిఫామ్‌సిన్ మందును అదనంగా అందించాల్సి ఉంటుంది. ఇందులో హెచ్ఐవీ బాధపడుతున్న వ్యక్తికి టీబీ లక్షణాలు ఉన్నట్లయితే సీబీ నాట్ (కార్ట్‌రైజ్‌డ్ బేస్ న్యూక్లిక్ ఆసిడ్ ఆంప్లికేషన్ టెస్ట్) పరీక్షలు నిర్వహించి కోర్సుతో తగు చికిత్సలు అందిస్తారు.

నూతన విధానం...

టీబీ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజు మందులు వాడేవిధంగా ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకువచ్చి కోర్సులో క్రమం తప్పకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని నూతన విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం సంగారెడ్డి జిల్లాలో నవంబర్ 1 నుంచి వాడుకలోకి వచ్చింది. ఈ విధానాన్నే ప్రస్తుతం టీబీ సెంటర్లలో అవలంభిస్తున్నారు. ఇందులో టీబీ వ్యాధిగ్రస్తులు మాత్రలు తీసుకోవాల్సిన విధానం ఈ విధంగా ఉంటుంది. 25 నుంచి 39 కిలోల బరువు ఉన్న వ్యక్తి రోజుకు రెండు మాత్రలు, 40 నుంచి 54కిలోల బరువు ఉన్న వ్యక్తి రోజుకు 3 మాత్రలు, 55 నుంచి 69 బరువు ఉన్న వ్యక్తి నాలుగు మాత్రలు, 70కిలోల బరువు ఉన్న వ్యక్తి ప్రతినిత్యం 5 మాత్రలు వాడాల్సి ఉంటుంది. కేటగిరి–1ఐపీలో 4 రకాల కాంబినేషన్‌తో మాత్రలను తయారు చేశారు. ఇందులో పైన తెలిపిన విధంగా హెచ్ఆర్‌జడ్‌ఈ కాంబినేషన్‌తో మందులను తయారు చేస్తారు. సీపీలో హెచ్ఆర్ఈ కాంబినేషన్‌లో కలిసిన మెడిసిన్‌ను కోర్సుగా తయారు చేసి వ్యాధిగ్రస్తులకు ప్రస్తుతం అందిస్తున్నారు. ఈ కోర్సులో ఐపీలో రెండు నెలలు, సీపీలో నాలుగు నెలలు మొత్తం 6 నెలలు కేటగిరి–1లో వాడాల్సి ఉంటుంది. కేటగిరీ–2లో ఐపీలో కేటగిరీ–1 విధానం మందులతో పాటు ఐపీలో మూడు నెలలు, సీపీలో ఐదు నెలలు మందులను వాడాల్సి ఉంటుంది. అదేవిధంగా సెప్టోమైసిన్ ఇన్‌జక్షన్‌ను 25 నుంచి 39 కిలోల బరువు ఉన్న వారికి డోస్‌తో పాటు 0.5ఎంజీ అందిస్తున్నారు. 40 నుంచి 54కిలోల బరువు ఉన్న వారికి 0.75 ఎంజీ సెప్టోమైసిన్ ఇన్‌జక్షన్‌ను అందించి వైద్య పరీక్షలు చేస్తున్నారు. అలాగే 55–69 కిలోల బరువు, 70కిలోలకు పైగా బరువు ఉన్న వారికి 1ఎంజీ ఇన్‌జక్షన్‌ను అందిస్తున్నారు.





నూతన విధానంలో టీబీ మందులు వాడే మాత్రలు



జిల్లా ప్రభుత్వ దవాఖానలోని టీబీ సెంటర్

వ్యాధి లక్షణాలు...

- రెండు వారాలకు మించి ఎడతెరిపి లేని దగ్గు రావడం
- బరువు తగ్గడం, ఆకలి మందగించడం
- సాయంత్రం వేళల్లో జ్వరం రావడం
- చాతి నొప్పి రావడం లాంటి లక్షణాలు కనిపిస్తే డీఎంసీ కేంద్రాల్లో డిసిగ్రేటెడ్ మైక్రోస్కోపిక్ సెంటర్‌లో తెమడ పరీక్షలు చేయించుకోవాలి.

విధి విధానాలు...

- ప్రభుత్వ దవాఖానల్లో టీబీ పరీక్ష చేయించుకున్న వారు, ప్రైవేటు దవాఖానల్లో పరీక్షలు చేయించుకున్న వారు కూడా ప్రభుత్వ పరంగా ఆన్‌లైన్ నిక్షయ ఐడీని నమోదు చేయించాలి.
- ప్రైవేటులో చికిత్స పొందుతున్న వారు ఆరు నెలలు మందులు వాడే విధంగా చూడాలి.
- గ్రామాలలో ఉండే ఆశలు, ఆర్ఎంపీలు, వలంటీర్లు, ఫ్యామిలీ, డాట్ వారు రోగికి చికిత్స పూర్తిస్థాయిలో అందించి మామూలు స్థితికి తెచ్చిన వారి డాట్ ప్రొవైడర్‌గా ఉన్న వారికి కేటగిరి–1 ప్రకారం ప్రభుత్వం రూ. 1,000 గౌరవ వేతనంగా అందిస్తున్నది. అదేవిధంగా కేటగిరి–2లో రోగికి పూర్తిస్థాయి వైద్యం అందించి రోగిని మామూలుస్థితికి తీసుకొచ్చిన వారికి రూ. 1,500, కేటగిరి–4లో రూ.5 వేలను గౌరవ వేతనంగా అందిస్తున్నది. రోగిని మామూలు స్థితికి తీసుకువచ్చిన వైద్య సిబ్బందికి ఈ గౌరవ వేతనం ఆన్‌లైన్ ద్వారా వారి అకౌంట్‌లో జమచేయబడుతుంది.



నూతన విధానంతో రోగికి మేలు...

టీబీ వ్యాధిగ్రస్తుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానం రోగులకు మేలు చేస్తుంది. గతంలో వారానికి మూడు రోజులు పరీక్షలు నిర్వహించి కోర్సు వారీగా మందులను పంపిణీ చేసే వాళ్లం. కోర్సులోని వారం రోజుల్లో ఏ ఒక్కరోజు మాత్రలు వేసుకోవడం తప్పినా తిరిగి కోర్సును ప్రారంభించాల్సి ఉండేది. కానీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానంతో వ్యాధిగ్రస్థుడికి తెమడ పరీక్షల అనంతరం రోగ నిర్ధారణ బట్టి ప్రతినిత్యం మందులు వేసుకునే విధంగా చేసింది. దీంతో వ్యాధిగ్రస్తుడు మందులను క్రమంతప్పకుండా వేసుకునే అవకాశం ఉండడంతో పాటు తిరిగి కోర్సును ప్రారంభించకుండా ఉంటుంది. దీంతో వ్యాధిగ్రస్థుడికి తొందరగా వ్యాధి నయం అయ్యేఅవకాశం ఉంటుంది. వ్యాధిగ్రస్తుడికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ అండర్ సూపర్‌వైజర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతాయి.

– డాక్టర్ రాజేశ్వరి, జిల్లా టీబీ కంట్రోల్ అధికారిణి



మందుల వాడకంలో సులభతరం..

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానంతో మందుల వాడకంలో వ్యాధిగ్రస్తులకు ఎంతో సులభతరం అయింది. గతంలో అందించే మందుల మార్పుల వల్ల నూతన విధానం ప్రతి నిత్యం మందులను అందించి కోర్సు ఇవ్వడంతో వ్యాధిగ్రస్తులకు వ్యాధి తొందరగా నయంఅయ్యే పద్ధతిని తీసుకువచ్చింది. టీబీ రోగ నిర్ధారణ అయినచో పూర్తి కాలం వరకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తాం.

– పల్వట్ల శ్రీనివాస్, టీబీ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మి శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్యా కళామందిర్ - నెక్కొండ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా - కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి

లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్

వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల - భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
శివ - కొప్పల్
సవిత - దేసాయి క్యాంప్
అపర్ణ - మాన్వి
ఆనంద్ - దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN రాధిక - కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00



జ్ఞాపకాల నిధి.. డైరీ

కదిలే కాలంతో నడిచి..నిత్య అనుభవాలను, గత స్మృతులను నెమరువేసుకుంటూ...వాటిని వర్తమాన కాలానికి అన్వయిస్తూ ఇతరుల జీవితాలకు దిక్సూచిలా నిలిచి.... జీవిత ప్రయాణాన్ని అక్షరబద్ధం చేసేది ఒక్క డైరీ మాత్రమే. మధుర క్షణాలకు, అనుభూతులకు వేదికగా మారి గతించిన కాలాన్ని కండ్ల ఎదుట సాక్షాత్కరింపజేయగల జ్ఞాపకాల నిధి డైరీ.

మెదక్, నమస్తే తెలంగాణ : జీవితంలో మంచిచెడులు సర్వసాధారణం.. మధుర క్షణాలను జీవితాంతం పదిలంగా ఉంచుకుంటే బాగుంటదనిపిస్తుంది. ఈ క్రమంలోనే వాడకంలోకి వచ్చింది డైరీ. మన జీవితంలోని రోజు వారి కార్యకలాపాలను అందులో రాసుకుంటే అవసరమైనప్పుడు వాటి గురించి మళ్లీ తెలుసుకునే వీలుంటుంది. మనిషి తనను తాను తీర్చిదిద్దుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ డైరీ పుట్టుక వెనుక ఆసక్తి కరమైన కథనం ఉంది. ఆ డైరీ పుట్టుక గురించి 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం.

జీవితం అన్నాక ఎన్నో ఒడిదుడుకులుంటాయి. కష్టసుఖాలు వచ్చి పోతుంటాయి. చాలా మంది తమ నిత్య జీవితంలో ఎదురయ్యే అనుభవాలకు డైరీలో అక్షర రూపం ఇస్తారు. జయాపజయాలు, చేదు జ్ఞాపకాలు, మధురానుభూతులు ఇలా ఒకటేమిటి తమ జీవిత మజిలీలోజరిగే ఘటననూ దినచర్యలో రాసుకుంటారు. పర్యటనలు, విహార యాత్రలనూ నిక్షిప్తం చేస్తారు. ఆ మధుర జ్ఞాపకాలను జీవిత కాలం భద్రపరుచుకుంటారు. ప్రాణ స్నేహితుడికి, ఇష్టసఖికి, తల్లిదండ్రులకు సైతం చెప్పని విషయాలను కొందరు తమ వ్యక్తిగత డైరీల్లో పొందుపరుస్తారు. తమ అనుభూతులను గనిగా మారుస్తారు. చాలా మంది నిజాలు రాసుకునేందుకే డైరీకే ఎక్కువ విలువ ఇస్తారని చెబుతుంటారు.

చరిత్రలో తొలి డైరీ ప్రస్తావన గ్రీసు దేశంలో 1580లో మొదలైంది. 1605లో బెన్‌జాన్సన్ అనే చరిత్ర కారుడు తన 'వాల్పోనీ' అనే గ్రంథంలో తొలిసారిగా 'డైరియం' అనే పదాన్ని వాడారు. 'డైరియం' అనే లాటిన్ పదానికి అర్థం రోజు వారి భత్యం లేదా రోజువారి జీతం అని అర్థం. కాలక్రమేనా ఈ పదమే డైరీగా వాడుకలోకి వచ్చిందని లండన్‌కు చెందిన ఎటిమాలజీ నిఘంటువు స్పష్టం చేసింది. డైరీలో రోజువారి జీతం గురించి రాసే వారు. పూర్వపు రోజుల్లో డైరీలను ప్రముఖులు మాత్రమే రాసేవారు. తొలి డైరీని రాసిన వ్యక్తిగా 16వ శతాబ్దానికి చెందిన శామ్యూల్ పైవస్‌ను పేర్కొనడం జరిగింది. ఈయన రాసిన డైరీలన్నీ నేటికి కేంబ్రిడ్జి మాగ్దాలిన్ కళాశాల గ్రంథాలయంలో అందుబాటులో ఉండటం విశేషం.

తొలి డైరీ 1703లో..

తొలి డైరీ 1703లో లండన్‌లో తయారయింది. 19వ శతాబ్దం నుంచి ప్రముఖులు రాసిన డైరీలను పుస్తక రూపంలో ముద్రించడం ఆరంభమైంది. నేడు మన మార్కెట్లో చూస్తున్న ఆధునిక డైరీల రూపాన్ని 1908లో రూపొందించారు. తొలి ఉమెన్స్ డైరీని 1913లో డిజైన్ చేయడం జరిగింది. అప్పట్లే పురుషులకు అమ్మే డైరీలను మెన్స్ క్యాలెండర్ అని, స్త్రీలకు విక్రయించే వాటిని వాఫర్ డైరీలని పిలిచేవారు. డైరీలలో ప్రధానంగా సాధారణ డైరీలు, పాకెట్ డైరీలు, డెస్కు డైరీలు, డెస్కు ఆర్గనైజర్లు, ప్రొఫెషనల్ డైరీలు ఇలా ఎన్నో రకాల డైరీలు అందుబాటులోకి వచ్చాయి. అలాగే ప్రొఫెషనల్ విభాగంలో ఐఏఎస్, ఐపీఎస్, ఇంజినీర్లు, డాక్టర్లు తదితర వారికి అధికారులకు ప్రత్యేకమైన డైరీలు తయారు చేస్తున్నారు. అంతేగాకుండా ఆయా రంగాల్లో సంస్థలు, పరిశ్రమలు, కార్యాలయాలు, సంఘాలు, రాజకీయ పార్టీలు సైతం డైరీలను ముద్రిస్తున్నాయి. మరి కొంతమంది ప్రముఖులు వారి వారి పేర్లపైనే కాకుండా కుటుంబీకుల జ్ఞాపకార్థం కోసం డైరీలను ముద్రించి ఉచితంగా అందజేస్తున్నారు.

మన దేశంలో..

మన దేశంలో డైరీల తయారీ 1949 నుంచి ప్రారంభమైంది. దేశ వ్యాప్తంగా వేలాది సంస్థలు డైరీలను తయారు చేస్తున్నాయి. మన దేశంలో డైరీల వ్యాపారం కోట్ల రూపాయలలో కొనసాగుతుంది. తమిళనాడులోని శివకాశికి సింగపూర్, మలేషియా, తైవాన్ తదితర దేశాల నుంచి కోట్ల రూపాయల విలువ చేసే డైరీల ఆర్డర్లు వస్తుంటాయి. లెదర్‌తో చేసే డైరీలకు దేశ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉండడంతో లెదర్ డైరీలకు ఎక్కువ సంస్థలు ప్రాధాన్యతనిస్తున్నాయి.

చక్రాల బండి..!



నాగ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు భారీ వాహనం మండల పరధిలోని 161 జాతీయ రహదారిపై నుంచి వెళ్లింది. 90 చక్రాల భారీ వాహనం విద్యుత్ యంత్రాల పరికరాలను రవాణా చేస్తున్నారు. భారీ వాహనం రహదారిపై వెళ్తుండటంతో మండలంలో సుల్తాన్‌పూర్ గ్రామస్తులు ఆసక్తిగా చూశారు. – పుల్కల్

సాంకేతిక రంగంలో పరుగులు పెడుతున్న మానవ జీవితం ఎన్నో ఒడిదుడుకులను దాటుతూ తమ అలవాట్లకు అనుగుణంగా కొత్త ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతారు. ముఖ్యంగా ప్యాంట్ జేబులో డబ్బులు దాచుకునేందుకు వాలెట్ (పర్స్)ను ఉపయోగిస్తారు. అదేవిధంగా హోటల్లో కానీ విందు భోజనాలకు హాజరైనప్పుడు ప్రతీ ఒక్కరి జేబులో చేతి రుమాలు పెట్టుకుని చేతులు కడుకున్న తర్వాత శుభ్రం చేసుకోవడం పరిపాటే. ముఖ్యంగా అనారోగ్యానికి గురైన బాధితులు చేతి రుమాలు దగ్గరలేని బయటికి వెళ్లని పరిస్థితిని నిత్యం గమనిస్తూనే ఉంటాం. ఆరోగ్యంగా ఉండడానికి జాగ్రత్తల కోసం తుమ్ములు, దగ్గు వచ్చినప్పుడు నోటి దగ్గర చేతిరుమాలు పెట్టుకుంటే అంటువ్యాధులు ప్రభల కుండా ఉంటుంది. చీకట్లో మొబైల్ ఫోన్‌లు వాడితే కంట్లో రెటీనాకు ప్రమాదం ఏర్పడే అవకాశముంటుంది. ఇలాగే మరికొన్నింటి నుంచి పొంచి ఉన్న ప్రమాదాలను తెలుసుకుని నివారించుకోవాచ్చు. అందుకే వైద్యులు, నిపుణుల సలహాలు పాటించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

- సంగారెడ్డి మున్సిపాలిటీ

'మేలు'కునే సూత్రాలు..!

○ కోరి తెచ్చుకుంటున్న రోగాలు ○ జాగ్రత్తలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం



వాల్లెట్(పర్స్)ను బ్యాక్ పాకెట్‌లో పెట్టుకోవడం...

చాలా మంది మగవాళ్లు తమ వాల్లెట్(పర్స్)ను వెనక పాకెట్‌లో పెట్టుకుంటారు. దానివల్ల ఎటువంటి సమస్య ఉండదు. కానీ బాక్ పాకెట్‌లో వాలెట్ ఉండగా కూర్చుంటే మాత్రం ప్రమాదం. ఎందుకంటే అలా పెట్టుకుని కూర్చోడం వల్ల ఒక వైపు ఎత్తుగా ఉండడంతో బ్యాలెన్స్ సరిపోదు. దీంతో వెన్నుముకపై భారం పడి మెల్లమెల్లగా వెన్నుముక బెండ్ అయ్యే ప్రమాదముంది. ప్రపంచంలో 70 నుంచి 80 శాతం మందికి వచ్చే తయాటికా అనే ఒకరకమైన బ్యాక్ పెయిన్‌కి వెనక జేబులో పర్సు పెట్టుకుని కూర్చోడానికి ఒక రకమైన కారణం. దీనివల్ల తయాటిక్ అనే నరం నలిగిపోవడంతో బ్యాక్‌పెయిన్, లెగ్ పెయిన్స్ వచ్చే ప్రమాదం ఉన్నది. కాబట్టి ఆఫీస్‌లో వర్క్ చేస్తున్నప్పుడు, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, క్లాస్‌లో కూర్చుని పాఠాలు వినేటప్పుడు గానీ పాకెట్‌లోని పర్సును ముందు జేబులో పెట్టుకుని కూర్చోవాలి.



తుమ్మును ఆపుకోవడం...


ఒక్కోసారి ఏదైనా అత్యవసర సమావేశం ఉన్నప్పుడు గానీ, తమ యజమాని ఎదురుగా ఉన్నప్పుడు గానీ తుమ్ము వస్తున్నప్పుడు కొంతమంది ఆపుకుంటారు. ఇది చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు. దీనివల్ల చాలా ప్రమాదముంది. తుమ్ము అనేది పవర్ ఫుల్. ఈ సమయంలో గంటకు 160 కిలో మీటర్ల వేగంతో గాలి బయటకు వస్తుంది. అటువంటప్పుడు ముక్కు, నోరు మూసేసి తుమ్ము ఆపితే అది చెవుల్లోకి ప్రవహించి కర్ణభేరిని దెబ్బ తీస్తుంది. దాంతో వినికిడి శక్తి లోపిస్తుంది. అదొక్కటే కాదు ఆ గాలి వేగం కారణంగా ముక్కులోని ఎముకలు దెబ్బతినడం, కళ్లు, మెదడులోని రక్తనాళాలు పగిలిపోవడం కూడా జరుగుతుంది. కాబట్టి తుమ్ము వచ్చినప్పుడు స్వేచ్ఛగా తుమ్మాలి తప్ప ఆపుకోకూడదు. అంత ఇబ్బందిగా అనిపిస్తే నోటికి చేతిరుమాల్ పెట్టుకోవాలి.



చీకట్లో మొబైల్‌ను వాడడం...

చాలా మంది నిద్రపోయే ముందు చీకట్లో మొబైల్‌ను వాడుతుంటారు. ఇది చాలా తీవ్రమైన సమస్య. దీనివల్ల మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే ఒకరకమై బ్లూలైట్ కంటి రెటీనా పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. దీంతో కంటి చూపు మందగించడం, తాత్కాలిక అంధత్వం వచ్చే ప్రమాదముంది. అంతే కాదు భవిష్యత్‌లో కళ్లజోడు ఉపయోగించాల్సిన అవసరం కూడా వస్తుంది. ఇలా నిద్రకు ముందు చీకట్లో మొబైల్‌ను వాడడం వల్ల కంటి కింద ముడతలు రావడం, ఇన్సోమినియా అనే నిద్ర సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అసలు నిద్రకు ముందు మొబైల్ వాడడమే మంచిది కాదు. కానీ తప్పనిసరి అయినప్పుడు చీకట్లో కాకుండా గదిలో లైట్లు ఆన్ చేసుకోవాలి. అదేవిధంగా కొన్ని బ్రైట్‌నెస్‌ను తగ్గించే నైట్ మోడ్ అనే యాప్‌ను డౌన్‌లోన్ చేసుకుని వాడడడం వల్ల కంటి మీద లైటింగ్ ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు.

చక్కెర ఎక్కువగా తినడం...



తీపి అంటే అందరికీ ఇష్టమే.. అయితే తినే స్వీట్స్ ఐస్‌క్రీం, స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌లలో చక్కెర మోతాదుకు ఎక్కువగా ఉంటుంది. చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల వయసు పెరిగే కొద్ది చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అదేవిధంగా శరీరంలో దాదాపు ప్రతి అవయవం మీద దీని ప్రభావం ఉంటుంది. కావిటీస్, విపరీతమైన ఆకలి, బరువు పెరగడం, డయాబెటీస్, లివర్ ఫెయిల్ అవ్వడం, క్యాన్సర్, హైబీపీ, కిడ్నీలో రాళ్లు రావడం, గుండెపోటు, కీళ్లవాతం, త్వరగా ముసలితనం రావడం ఇలా ఎన్నో సమస్యలకు ఈ ఎక్కువ మోతాదులో తీసుకునే చక్కెరే కారణం అవుతుంది. తీసుకునే పంచదార మోతాదు తక్కువగా ఉంటే మంచిదే. కానీ హద్దు మీరితే దీనిని మించిన విషం మరొకటి ఉండదు. ఒక స్టడీ ప్రకారం సిగరెట్, మందు (మద్యపానం) ఆరోగ్యానికి ఎంత హానికరమో అంతకంటే ప్రమాదకరమని తేలిందని వైద్యనిపుణులు తెలుపుతున్నారు.



టైట్ జీన్స్ వేసుకోవడం...

ఈ రోజుల్లో టైట్ జీన్స్ వేసుకోవడం ఒక ఫ్యాషన్‌గా మారింది. కానీ ఇలాంటి జీన్స్ వేసుకుని టైట్‌గా బటన్స్ పెట్టుకోవడం వల్ల తిన్న ఆహారం అరగకపోవడం, జీర్ణాశయంలో ఆసిడ్స్ రిప్లేస్ కావడం వల్ల గుండెలో మంటగా అనిపించడం, ఎక్కువ సార్లు బాత్రూమ్ రావడం వంటి సమస్యలు ఎదురవుతాయి. అంతేకాకుండా కాళ్లల్లోకి రక్త ప్రసరణ సరిగ్గా జరుగకపోవడం, అక్కడక్కడా రక్తం గడ్డకట్టుకుపోవడం కూడా జరుగుతుంది. టైట్ జీన్స్ వేసుకోవడం వల్ల మహిళల్లో గర్భాశయ సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నది. మగవారిలో వృషణాల్లో ఒత్తిడి పెరిగిపోవడంతో స్పెర్మ్ తయారీ తగ్గిపోతుంది. దీని ప్రభావం ఇప్పుడు లేకపోయినా భవిష్యత్‌లో ఇబ్బందులు పడాల్సి ఉంటుంది.

మూత్రం ఆపుకోవడం...

చాలా మంది క్లాస్‌లో ఉన్నప్పుడు గానీ, జర్నీలో ఉన్నప్పుడు గానీ మూత్రాన్ని ఆపుకుంటారు. ఇలా అప్పుడప్పుడూ ఆపుకుంటే పరవాలేదు కానీ రెగ్యులర్‌గా యూరిన్ ఆపుకున్నా, ఎక్కువ సేపు ఆపుకున్నా చాలా ప్రమాదం. మూత్రాశయం నిండుతున్న సమయంలో మెదడు సిగ్నల్ ఇస్తుంది. కానీ చాలా మంది



సమయం కుదరక, బద్ధకంతో ఆపుకుంటుటారు. ఇలా చేయడం వల్ల మూత్రంలో బ్యాక్టీరియా కారణంగా బ్లాడర్ (మూత్రాశయం)కు ఇన్ఫెక్షన్ సోకుతుంది. అక్కడి నుంచి ఆ ఇన్ఫెక్షన్ కిడ్నీలకు సోకడం, కిడ్నీలలో రాళ్లు ఏర్పడడం వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయి. ఒక్కోసారి ఈ బ్యాక్టీరియా రక్తంలోకి కలిసిపోతుంది. ఇలా మూత్రాన్ని ఎక్కువ సార్లు ఆపుకోవడం వల్ల బ్లాడర్ కండరాలు బలహీనం అవుతాయి. దీంతో యూరినరీ రిటెన్షన్ (మూత్ర నిలుపుదల) అనే సమస్య కూడా వచ్చే అవకాశముంది. ఇలా చేస్తే మూత్రంతో పాటు రక్తం కూడా వచ్చే అవకాశం ఉంటుంది. యూరిన్‌ను ఆపుకోవడం వల్ల బ్లాడర్ పగిలిపోయిన సంఘటనలు ఉన్నాయని డాక్టర్లు చెబుతున్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.



బ్రేక్‌ఫాస్ట్ చేయకపోవడం...

బ్రేక్‌ఫాస్ట్ అనేది అందరికీ చిన్న విషయం అనిపించవచ్చు. ఏదో ఒక రోజు తప్పితే పరవాలేదు. కానీ ప్రతిరోజు బ్రేక్‌ఫాస్ట్ చేయకపోతే చాలా ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుంది. చాలామంది సమయం సరిపోక, సన్నబడటానికి బ్రేక్‌ఫాస్ట్ మానేస్తారు. ఉదయం 9 గంటలలోపు బ్రేక్‌ఫాస్ట్ చేయనివారిలో హార్ట్‌అటాక్ వచ్చే అవకాశం 27శాతం ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలిందని నిపుణులు చెబుతున్నారు. బ్రేక్‌ఫాస్ట్ చేయని పిల్లలకు దేనిపైనా శ్రద్ధ ఉండకపోవడం, గణితంలో వెనకబడిపోవడం, రోజంతా వీక్‌గా ఉండడం లాంటి సమస్యలు కలుగుతాయి. ముఖ్యంగా మహిళలు ఉదయం సమయంలో ఇంట్లో మొత్తం పని పూర్తి అయ్యేంత వరకు బ్రేక్‌ఫాస్ట్ చేయకుండా ఉంటారు. దీనివల్ల రుతుస్రావంలో ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉంటాయని వైద్యులు తెలుపుతున్నారు. కాబట్టి ఉదయం పూట కొద్దిగా బ్రేక్‌ఫాస్ట్ చేసి మిగిలిన పనులు చూసుకోవాలి. అంతేకాదు ఉదయం పూట టిఫిన్ చేయనివారిలో మైగ్రేన్ తలనొప్పి రావడం, జుట్టు రాలిపోవడం, డయాబెటీస్, రక్తంలో షుగర్ లెవెల్స్ పడిపోవడం వంటివి కూడా జరుగుతాయి. కాబట్టి ఉదయం 9గంటల లోపు టిఫిన్ చేయడం మాత్రం మరిచిపోవద్దు.

పైన తెలిపిన అలవాట్లు ఇప్పుడే వాటి ప్రభావం ఇప్పుడే చూపించకపోవచ్చు. కాని భవిష్యత్‌లో వీటి ప్రభావం ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE
హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రియల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సంప్రదించండి: చెలుకుపల్లి అశోక్ రెడ్డి
Ph: 9652535757 9618012936

BHASHYAM DEVELOPERS PVT.LTD.
కొల్లూరు Open ప్లాట్స్ & VILLAS
• Ozone County L.P.No.34, HMDA Approved
• 24x7
MMTS
9849588299

WANTED DEVELOPMENT SITES
అపార్ట్‌మెంటలు, ఇండ్లు కన్‌స్ట్రక్షన్ చేయబడును.
SLN REALTORS AND DEVELOPERS
Proprietor: CHANDU
Ph: 90147 46056,79816 16367

JB'S SERENE CITY
hmda
540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

PLOT FOR SALE
"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"
గజం 3000 EMI కలదు
శ్రీశైలం హైవే ఆమన్‌గల్ దగ్గర పెద్దాపూర్‌లో హైవే ఫేసింగ్‌కు ఆనుకొని DTCP అప్రూవ్డ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.
Cont : 8885731233 9948033142

YADADRI PLOTS
Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd Rs.3999/-
99499 73873

HAPPY NEW YEAR 2018
ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి ఖిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.
Subhakara PROPERTIES INDIA PVT. LTD.
MEENESH GOUD డైరెక్టర్
9010708466

APPROVED LAYOUT
hmda
L.P.No. : 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR
and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623
NT: 192200

★అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్, సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.
NT: 192199

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాప్‌లలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972
NT: 195319

★యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్) 300/500 గ|| ఫ్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టై||. Ph: 9000744158/ 9000202540
NT: 195319

★Home Q. in Best Property Site. Our Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154
NT: 195319

★యాదగిరిగుట్ట సైదాపురం YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116
NT: 195319

★తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్వా|| రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681
NT: 195319

★SGV గ్రూపు ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వై||, హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353
NT: 195319

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.
NT: 195319

★ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.
NT: 194285

★జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాటు 15 లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్ట్‌నర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999.
NT: 194285

★Wanted Marketing Executives for General Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.
NT: 195155

★న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612
NT: 195121

★నూతన సంవత్సర శుభాకాంక్షలతో... Dr.BRV రాజేంద్రన్ బొప్పాస్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337
NT: 195121

★మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE, ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337
NT: 195121

★మీన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991
NT: 189824

★బంగారం విడిపించబడును. బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767
NT: 189824

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230
NT: 189824

★బ్యాంకులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399
NT: 189824

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822
NT: 189824

★నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో 4 లైన్స్ మెయిన్‌రోడ్ , గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183
NT: 194981

★నూతన సంవత్సర శుభాకాంక్షలు: PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హౌ|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007
NT: 194981

★హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111
NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com.
NT-194063

★ BB Nagar HMDA Open Plots, Opp: Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.
NT-194065

★కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేగేశ్వరీ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.
NT-194064

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రాం, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.
NT-194063

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.
NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.
NT-195084

★SC మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర||
NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.
NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.
NT-195445

★ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd. కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.
NT-195445

★ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమన్‌గల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.
NT-195445

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.
NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.
NT-195445

★స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.
NT-195153

★ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు వెళ్లడానికి ప్రయణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.
NT-195153

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.
NT-195153

★Chartered Valuer : Jitender Associates wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.
NT-195153

★శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.
NT-186362

★ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144.
NT-186362

★ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తి పూజలు చేయబడును. సెల్ :9949243621.
NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622.
NT-186362

★శివ మ్యారేజ్ బ్యూరో అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.
NT: 186362

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972.
NT-186362

★శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts, 5''- 900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైపవరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.
NT-186362

★మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432.
NT-186362

WANTED

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10483

★Wanted District wise Commission Agents to promote Surgical Disposables and Diaper and hand rubs. Viva Medicals. Ph:8977561234.
NT-195119

OLD AGE HOME

★ శ్రీ క్రిష్ణ ఓల్డ్‌ఏజ్ హోం నందు వృద్ధుల సేవ చేయుటకు స్త్రీ/పు||లు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. సంప్రదించగలరు Hydలో. Ph: 9666888934/ 9666888932
NT-194982

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జహీరాబాద్

ntnews.com ntsangareddy.com

సావిత్రీబాయి జయంతిని అధికారికంగా జరుపాలి


మాట్లాడుతున్న జిల్లా సేర్వోస్ అధ్యక్షుడు రత్నం

ఝరాసంగం: సావిత్రీ బాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జిల్లా సేర్వోస్ అధ్యక్షుడు రత్నం అన్నారు. ఆదివారం ఝరాసంగంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన జరుగబోయే సావిత్రీ బాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు. భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా పేరుపొందిన సావిత్రీబాయి పూలే అన్నారు. ఆమె సమ సమాజ స్థాపన కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ప్రత్యేకంగా స్త్రీల చదువులకోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుకు చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని గుర్తు చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు సంజీవ్, సేర్వోస్ నాయకులు మహేశ్, సురేశ్, శ్రీనివాస్, సైదులు, మల్లేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు

- నిరంతర విద్యుత్ సరఫరాతో రైతుల సంతోషం
- ఆటోస్టార్టర్లను తొలగించాలని రైతులకు సూచన


హద్నూర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్

న్యాల్‌కల్: వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు మండల విద్యుత్ శాఖాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం అర్ధరాత్రి నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయానికి నిరంతరాయం విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్యుత్ సరఫరా సక్రమంగా కాక రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యుత్ కష్టాలను అధిగమించి, ఏడు గంటల విద్యుత్‌ను 9 గంటలకు పెంచింది. మండలపరిధిలోని హద్నూర్, న్యాల్‌కల్, మెటల్‌కుంట, చాల్కి, మామిడ్గి మిర్జాపూర్(బీ) తదితర గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్లకు మరమ్మతులు చేపట్టి, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, ప్రత్యేక విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లోని సబ్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయానికి నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్‌ను సరఫరా చేసేందుకు మండల విద్యుత్ శాఖాధికారులు రాజకుమార్, రవీందర్ల ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీ పరిధిలోని 39 గ్రామాల్లో ఉన్న 5000 వ్యవసాయ కనెక్షన్లకు 24 ఫీడర్ల ద్వారా నిరంతరంగా త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయనున్నారు. కాగా వ్యవసాయ పొలాలలో ఉన్న ఆటోస్టార్టర్లతో నీటి వృథా అవుతుందని అవసరం లేకున్నా బోరుబావుల నుంచి నీటిని తోడిపోస్తున్నాయని అధికారులంటున్నారు. దీంతో రైతులు పొలాల వద్ద ఉన్న ఆటోస్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచిస్తున్నారు. నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తే సమస్య పూర్తిగా తొలగిపోతుందని, అధికారులు అలోచనకు రైతులు సహకారం తోడైతే మున్ముందు మరిన్ని సత్ఫలితాలను సాధించవచ్చని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం తీసుకున్న నిరంతర విద్యుత్ సరఫరాతో రాత్రి కష్టాలు పూర్తిగా దూరంకావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రేపటి నుంచి గ్రామసభలు

కోహీర్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. 2వ తేదీన బడంపేట, బిలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, మాచిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహిస్తామన్నారు. 3న పర్వపల్లి, పైడిగుమ్మల్, నాగిరెడ్డిపల్లి, సజ్జాపూర్, మద్రి గ్రామాల్లో గ్రామసభ నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. 4న గొటిగారిపల్లి, గురుజువాడ, మనియార్‌పల్లి, చింతల్‌ఘట్‌లలో గ్రామసభ చేపడుతామన్నారు. 5న కోహీర్, పీచేర్యాగడి, దిగ్వాల్, కవేలి, రాజనెల్లి గ్రామాల్లో, 6న ఖానాపూర్, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహిస్తామని చెప్పారు. గ్రామసభలకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు విధిగా హాజరుకావాలని సూచించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

రైలు నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య


మృతి చెందిన అనిలాల్

జహీరాబాద్, నమస్తేతెలంగాణ: బీహార్‌కు చెందిన వ్యక్తి కదులుతున్న రైలు నుంచి దూకగా, దీనిని గమనించిన స్థానికులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన జహీరాబాద్‌లో జరిగింది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం జహీరాబాద్ రైల్వేస్టేషన్‌లో బీహార్‌కు చెందిన అనిలాల్(38) రైలు నుంచి దూకడంతో కాలు, చేయి విరిగిపోయాయి. గమనించిన స్థానికులు చికిత్స కోసం సర్కార్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. కాగా బీహార్ రాష్ట్రంలోని ఉండుమాల్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామని, సర్కార్ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడని తెలిపారు. ఈ మేరకు వికారాబాద్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి


భక్తులకు ప్రవచనాలిస్తున్న దేవగిరిమహారాజ్

న్యాల్‌కల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకున్నప్పుడే, మనిషి జీవితానికి సార్థకత లభిస్తుందని మండలంలోని ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహరాజ్ అన్నారు. ఆదివారం స్థానిక ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహరాజ్ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, తదితర పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వేద పండితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి



బహుమతి ప్రదానం చేస్తున్న డీఎస్పీ నల్లమల రవి, కౌన్సిలర్

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యార్థులు, యువకులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుకుపోవాలని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి కోరారు. శనివారం రాత్రి జహీరాబాద్‌లో నిర్వహించిన డ్యాన్స్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. డ్యాన్స్ పోటీల్లో పాల్గొని తమకు ఉన్న ప్రతిభను వెలికితీయడం సంతోషంగా ఉందన్నారు. చదువుతో పాటు డ్యాన్స్, ఆటల పోటీలో ముందుకు పోవాలని సూచించారు. జహీరాబాద్‌లో నామా సుభద్రమ్మ ట్రస్టు అధ్యక్షుడు నామ రవికిరణ్ విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. డ్యాన్స్ పోటీలో 80 మంది పాల్గొనగా మొదటి బహుమతి గంజి సుప్రదీప పేరణి డ్యాన్స్ గ్రూప్ బహుమతి సాధించారు. రెండో బహుమతి దశరథ్ బృందం కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్ నామా రవికిరణ్, రాజశేఖర్, డాన్స్‌మాస్టర్లు నరేశ్, కవిత, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గాలికుంటు వ్యాధి టీకాలు


వ్యాధి నివారణ మందులు వేస్తున్న పశువైద్యాధికారి

ఝరాసంగం: పశువులకు గాలి కుంటు వ్యాధులు ప్రబలకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవడం మంచిదేనని పశు వైద్యాధికారి సునిల్ దత్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో పశువైద్యశాల ఆవరణలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని ప్రభుత్వం 6 నెలలకుఒకసారి చేపడుతున్నదన్నారు. ఆవులు, ఎద్దులు, గేదెలకు గాలి కుంటు వ్యాధులు ప్రబలకుండా నివారణ మందు లు వేయనున్నామన్నారు. పశు రైతులు సమీపంలో ఉన్న పశువుల దవాఖానతో పాటు గ్రామాలకు వచ్చే ప్రత్యేక శిబిరాల వద్దకు పశువులను తీసుకెళ్లి టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది శివ స్వామి, ఖాదర్ రైతులు పాల్గొన్నారు.

గ్రామజ్యోతి ప్రణాళిక తయారు చేయాలి

కోహీర్: గ్రామాలాభివృద్ధికి గ్రామజ్యోతి ప్రణాళికలు తయారు చేయాలని మండల పంచాయతీ రాజ్ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం కోరారు. మంగళవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామజ్యోతి ప్రణాళికల తయారీపై గ్రామసభ నిర్వహిస్తామన్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామజ్యోతి క్రియాశీల కమిటీ సభ్యులకు ప్రణాళికల తయారీపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం, సంపూర్ణ అక్షరాస్యత, పేదరిక నిర్మూలన, వాటర్‌షెడ్, నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పిస్తామన్నారు.

కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య


మృతి చెందిన లావణ్య

కోహీర్: కడుపునొప్పి భరించలేక ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మద్రి గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఏఎస్‌ఐ రాములు కథనం ప్రకారం.. మద్రి గ్రామానికి చెందిన లావణ్య(18) కడుపునొప్పి భరించలేక మందు గుళికలు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇంటర్ వరకు చదివిన లావణ్యకు చాలా రోజుల నుంచి కడుపునొప్పి వస్తున్నది. పలు దవాఖానల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ కడుపునొప్పి తగ్గలేదు. ఈ నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో యువతి మందు గుళికలు తినడంతో సొమ్మసిల్లింది. గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. చికిత్స కోసం జహీరాబాద్ దవాఖానకు తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో బీదర్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు వెల్లడించారు. తండ్రి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్‌ఐ రాములు తెలిపారు.

ఎమ్మెల్సీ నిధులతో మైదానంలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు

- రూ.3 లక్షల విద్యుత్ దీపాల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు


ఫ్లడ్‌లైట్లు

కోహీర్: క్రీడాకారుల ఇబ్బందులు తొలిగిపోయాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేసి క్రీడాకారులకు సౌకర్యాన్ని కల్పించారు. మండలకేంద్రమైన కోహీర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ తన ప్రత్యేక నిధుల నుంచి రూ.మూడు లక్షలు మంజూరు చేశారు. దీంతో కళాశాల సమీపంలోని మైదానంలో మూడు చోట్ల ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేయించారు. మూడు స్తంభాలను బిగించి వాటికి ఎనిమిది ఫ్లడ్‌లైట్ల చొప్పున 24బల్బులను ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలోని క్రీడాకారుల ఇబ్బందులు తీరాయి. విద్యుత్ దీపాల కాంతుల్లోనూ క్రీడలు నిర్వహించుకునే అవకాశం లభించింది. పట్టణంలో ముఖ్యంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, తదితర ఆటలు ఆడుతుంటారు. గతంలో హాకీ క్రీడలో కోహీర్ రాష్ట్రస్థాయిలో పేరుగాంచింది. కానీ మైదానం సరిపడా లేకపోవడంతో క్రీడల నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయి. సమస్యను పరిష్కరించాలని స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ దృష్టికి తెచ్చారు. పగలు అయితే ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల తరగతులు నడుస్తాయని అక్కడి మైదానంలో ఆటలు ఆడితే విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. పాఠశాల, కళాశాల విడిచిపెట్టాక అయితే ఎవరికీ ఇబ్బందులు రావని రాత్రుల్లో అయితే అనుకూలంగా ఉంటుందన్నారు. అందుకు మైదానం ఆవరణలో ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్సీకి విన్నవించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఫరీదుద్దీన్ రూ.3లక్షలను మంజూరు చేశారు. దీంతో స్థానిక మైదానంలో మూడు ఇనుప స్తంభాలను ఏర్పాటు చేసి వాటికి ఫ్లడ్‌లైట్లను బిగించడంతో పాటు వాటిని ప్రారంభించారు. దీంతో పట్టణ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాత్రుల్లో అయితే ఆటలు ఆడుకునేందుకు తమకు వెసులుబాటు దొరుకుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


మైదానం ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్లడ్‌లైట్లు

ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు అభినందనీయం...



కళాశాల మైదానంలో ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేయడం అభినందనీయం. కానీ ఎవరైనా రాత్రుల్లోనే ఆటలు ఆడుకోవాలి. పగలు అక్కడికి వెళ్లి విద్యార్థులకు ఇబ్బందులు సృష్టించరాదు. గతంలో క్రికెట్ ఆడితే ఎంతోమందికి గాయాలయ్యాయి. లెక్చరర్లకు కూడా దెబ్బలు తగిలాయి. ఎవరికీ ఇబ్బందులు కలిగించొద్దు. అందుకే రాత్రుల్లో మాత్రమే మైదానంలోకి వెళ్లాలి.

– సురేందర్, ఎంపీటీసీ

మోతీమాత జాతరకు భారీగా ఏర్పాట్లు

- ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి
- వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉంచాలి
- పారిశుద్ధ్య పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి
- జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు


ప్రమాదకరంగా ఉన్న బోరును మూసివేయాలని ఆదేశాలు ఇస్తున్న జేసీ


జాతర ఏర్పాట్లు పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

జహీరాబాద్, నమస్తే తెలంగాణ : మోతీమాత జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆదేశాలు ఇచ్చారు. ఆదివారం మొగుడంపల్లి మండలంలోని విటునాయక్‌తండా పంచాయతీలో ని ఉప్పరిపల్లి తాండలోని మారిగమ్మ మోతీమాత దేవాలయం వద్ద జాతర ఏర్పాట్లును పరిశీలించి, అధికారులు, దేవాలయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం, మంగళవారం జాతర ఉత్సవాలు ఉండటంతో అధికారులు జాతరలో తాగునీరు, విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర ముగిసే వరకు నిరతరం కరెంట్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోని ఎస్‌ఈకి ఆదేశాలు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండ సరఫరా చేయాలన్నారు. భక్తులకు ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మాణం చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో కమిషనర్ జైయతురాంకు ఆదేశాలు ఇచ్చారు. జాతరలో పది తాత్కలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. జాతర ఉత్సవాలకు మంత్రి హరీశ్‌రావు హాజరు కానుండటంతో ఎలాంటి సమస్యలు ఉండరాదన్నారు. జాతరలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్‌ఐ చర్ల రాజశేఖర్‌కు సూచించారు. రోడ్డు వెంట వాహనాలు నిలుపకుండా ఆదేశాలు ఇవ్వాలన్నారు. దేవాలయానికి నేరుగా భక్తులు వచ్చే విధంగా ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలన్నారు. జాతర ముగిసే వరకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి అత్యవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య శిబిరం వద్ద చికిత్సలు చేసేందుకు ఇద్దరు వైద్యులను నియమించాలని ఆర్డీవోకు సూచించారు. విటునాయక్‌తాండ, పర్వతాపూర్ వైపు నుంచి వచ్చే వాహనాలకు రెండు వైపుల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రణ చేయాలన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించి, జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. అమ్మవారికి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జాతరలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక సిబ్బందిని నియమించి, పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. సమావేశంలో జహీరాబాద్ ఆర్డీవో అబ్దుల్ హమీద్, తహసీల్దార్ రాధాబాయి, చెరాగ్‌పల్లి ఎస్‌ఐ చర్ల రాజశేఖర్, జడ్పీటీసీ కిషన్ పవార్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ పోలీసు వ్యవస్థ



సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

- ఆదర్శంగా తెలంగాణ పోలీసు వ్యవస్థ
- ప్రజలకు మరింత మెరుగైన సేవలు
- డీజీపీ మహేందర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్ : నూతన సంవత్సరంలో ప్రజల సహకారంతో రాష్ట్రంలో మరింత మెరుగైన సేవలందిస్తామని రాష్ట్ర డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు) మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట పర్యటన కోసం హెలిక్యాప్టర్‌లో పొన్నాల పినాకిని క్లబ్‌కు డీజీపీ చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో దుద్దెడ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం సిద్దిపేట కమిషనరేట్ కార్యాలయానికి చేరుకొని అన్ని విభాగాలను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్‌లో ఉన్న మహిళా కానిస్టేబుల్‌ను ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయి? ఏ విధంగా ఆన్‌లైన్ చేస్తున్నారని? అడిగి తెలుసుకొని మహిళా కానిస్టేబుల్‌ను అభినందించారు. అత్యాధునిక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి సీసీ కెమెరాల అనుసంధానం, ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరు, రాపిడ్ కాప్, మేసేజ్ బోర్డు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దిపేట ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఐజీ స్టీఫెన్ రవీంద్రతో కలిసి మాట్లాడారు.

రాష్ట్రాభివృద్ధికి శాంతిభద్రతలు పునాదిలాంటివన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, కమిషనరేట్ పరిధిల్లో ఆధునిక సాంకేతికను వినియోగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే నంబర్ –1గా తెలంగాణ రాష్ట్ర పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇందుకోసం రాష్ట్రంలో అన్ని కమిషనరేట్ పరిధిల్లో పర్యటిస్తున్నట్లు డీజీపీ తెలిపారు. సమాజంలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు భద్రత కల్పించే విధంగా పోలీసు యంత్రాగం పని చేస్తుందన్నారు. సమాజానికి శాంతిభద్రతలు ఒక ఫౌండేషన్‌లాంటివి. ప్రజలందరూ సుఖఃశాంతులతో ఉన్నప్పుడు సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన సీఎం కేసీఆర్.. పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. దీంతో తెలంగాణ పోలీసువ్యవస్థ భారత దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ సత్ఫలితాలనిస్తోందన్నారు. ప్రజలను, పౌర సమాజాన్ని ప్రభుత్వంలోని అన్ని శాఖలను భాగస్వాములను చేసి పోలీసు వ్యవస్థను రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేస్తామని డీజీపీ తెలిపారు. ప్రజలు కూడా యూనిఫాం లేని పోలీసు ఆఫీసర్లుగా భావించేలా మార్పులు చేస్తున్నాం... డిపార్ట్‌మెంట్‌లోని హోంగార్డు నుంచి ప్రతి పోలీసు అధికారులను మెరుగైన సేవలు అందించడంతో భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సంపూర్ణ రక్షణ కల్పించడమే తెలంగాణ పోలీసు లక్ష్యమన్నారు. థర్డ్ పార్టీ ఎంక్వైరీ విధానం ద్వారా పోలీసుల పని తీరులో మార్పు వస్తుందన్నారు. సమావేశంలో సిద్దిపేట సీపీ శివకుమార్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పోలీసు ఉన్నతాధికారులతో డీజీపీ సమీక్ష సమావేశం

సిద్దిపేట పోలీసు కమీషనరేట్ పరిధిలో ఎస్సైలు, సీఐలు, ఏసీపీలు, అడిషనల్ డీసీపీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 2017లో నమోదైన కేసులు, నూతన టెక్నాలజీ గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీపీ శివకుమార్ వివరిం చారు. ఈ సందర్భంగా డీజీపీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలతో మమేకమై కమ్యూనిటీ పోలీసింగ్‌పై ముందుకు సాగాలని సూచించారు. శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై పోలీసులకు ఆయన దిశా నిర్దేశం చేశారు.


బసవేశ్వరుడి అడుగజాడల్లో నడవాలి

కూడల సంఘం బసవ ధర్మ పీఠాధిపతి గంగమాతాజీ

న్యాల్‌కల్: అన్ని మతాలు, కులాలను సమానంగా చూడాలని, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడని కూడల సంఘం బసవ ధర్మ ఫీఠాధిపతి గంగమాతాజీ అన్నారు. ఆదివారం మండలంలోని టేకూర్ పంచాయతీ పరిధిలోని తాట్‌పల్లి గ్రామ శివారులోని అల్లాదుర్గం–మెటల్‌కుంట రోడ్డు పక్కన గ్రామానికి చెందిన దాత సుభాశ్‌పాటిల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన బసవేశ్వరుడి విగ్రహన్ని ఆమె అవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బసవేశ్వరుడు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, తెలియజేసిన వ్యక్తి అని, తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఇల్లు విడిచి వెళ్లిందన్నారు. సమాజంలో స్త్రీ, పురుషులకు సమానంగా చూడాలని చాటిన వ్యక్తి అని కొనియాడారు. కుల, మతాల మధ్య అంతరాలు తొలిగించడానికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మా బసవేశ్వరుడి అడుగజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ శారద, గ్రామ సర్పంచ్ చంద్రకళ, లింగాయాత్ సమాజ్ నాయకులు శంకర్‌పాటిల్, వీరన్న పాటిల్, బస్వరాజ్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, శివరాజ్, సంగప్ప, నర్సింహులు, శరణప్పపాటిల్, వివిధ పార్టీల నాయకులు భాస్కర్‌రెడ్డి, రవీంధర్, శివాజీపాటిల్, విలాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, విఠల్ రెడ్డి, విశ్వనాథం, సంతోష్‌కుమార్, బీర్‌గోండ, సంగ్రాంపాటిల్, తుక్కన్న, శ్రీకాంత్‌రెడ్డి, అప్పారావుపాటిల్, అమీర్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లింగయాత్ కులస్తులు పాల్గొన్నారు.


తాట్‌పల్లిలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బసవ ధర్మ పీఠాధిపతి గంగామాతాజీ




సమావేశంలో మాట్లాడుతున్న బసవ ధర్మ పీఠాధిపతి గంగామాతాజీ, సమావేశానికి హాజరైన లింగయాత్ సమాజ్ నాయకులు, కులస్తులు

ఉత్తమ పోలీసులకు సేవా పతకాలు

జిల్లాలో ఎంపికైన ముగ్గురు పోలీసులు

సంగారెడ్డి చౌరస్తా: నూతన సంవత్సరం 2018 జనవరి 1ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలందించిన పోలీసులకు వివిధ పతకాలను ప్రకటించింది. పోలీసు, ఫైర్ సర్వీసు, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, యాంటికరప్షన్‌బ్యూరో, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లకు సంబంధించి ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఐదు రకాల పతకాలను ప్రభుత్వం అందజేయనున్నది. ఈ క్రమంలో జిల్లాలోని ఒక పోలీసు అధికారి, ఇద్దరు సిబ్బందికి ఎస్‌పీఎఫ్ సేవా పతకాన్ని అందజేయనున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అందించే సేవా పతకాలకు ఇంటలీజెన్స్ మెదక్ జోన్‌లో సంగారెడ్డిలో పని చేస్తున్న జోనల్ ఇన్‌స్పెక్టర్ బైరి రమేష్, సంగారెడ్డికి చెందిన కానిస్టేబుల్స్ ఈడీ సంజీవ్(పీసీ 1443), ఎం రమేశ్ (పీసీ1659)లు ఎంపికయ్యారు. వీరికి పతకంలో పాటు రికరింగ్ నిధుల కింద నెలకు రూ. 75తో పాటు రూ. 4 వేలు నాన్ రికరింగ్ నిధులను అందజేయనున్నారు.